బిజెపి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కెసిఆర్



16వ పేజీలో...

కరీంనగర్ వార్త

సోమవారం 12, సెప్టెంబర్ 2022 16 పేజీలు



కార్మికుల కష్టాలు పట్టని గుర్తింపు సంఘం

ఏకపక్ష నిర్ణయాలతో ఐఎన్‌టీయూసీ

ఉన్నత నాయకుల నిర్ణయాలతో ఏఐటీయూసీ సైలెంట్

## గ్రూపులాటలో సింగరేణి కార్మిక సంఘాలు

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సింగరేణిలోని కార్మికుల, వారు నివసించే కాలనీల్లో వివిధ సమస్యలున్నాయి. అదే విధంగా కార్మిక క్రీడాకారులకు కల్పించాల్సి మౌళిక, వివిధ సమస్యలను ఆర్జీ3 ఏరియాలోని ఎన్నికల సమయంలో మేమున్నామని కార్మిక సంఘాల నాయకులు డప్పుకొంటువడమే తప్పా ఎన్నికల ప్రచారం చేస్తారు. అనతరం వారి సమస్యలను వివిధ ముఖ్యమైనా నాలుగు కార్మిక సంఘాల్లోని నాయకులు గాలికొదిలేస్తున్నారని, సింగరేణి కార్మిక విశ్లేషకుల, కార్మిక వర్గం నుంచి గుసగుసలు గుప్పుమంటున్నాయి.

2 లో..

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం

- భారీ వర్షాలకు వరదలో కొట్టుకుపోయిన కారు
- ఇద్దరు మృతి... మరో ఇద్దరు సురక్షితం

2వ పేజీలో...





## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

2 లో..

- అన్ని శాఖల జిల్లా అధికారులు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని పని చేయాలి
- అత్యవసరం అయితే కంట్రోల్ రూంకు సమాచారం ఇవ్వాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** జిల్లాలో ఎడతెరిపి లేకుండ కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు.

## చరిత్రను తిరగరాసేలా కరీంనగర్ కళోత్సవాలు

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిభ గల కళాకారులచే కరీంనగర్ కళోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

30 నుంచి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు

29 రాష్ట్రాల కళాకారులతో నిర్వహణ

పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గంగుల కమలాకర్



2వపేజీలో...

# చరిత్రను తిరగరాసేలా కరీంనగర్ కళోత్సవాలు

మొదటి పేజీ తరువాయి



కరీంనగర్ చరిత్రలో మొట్టమొదటి సారిగా భారతీయ సాంప్రదాయ సాంస్కృతిక కళోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ప్రతిమ మల్టీప్లెక్స్‌లో కరీంనగర్ గల ఉత్సవాల నిర్వహణపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, నగర మేయర్ వై.సునీల్‌రావు, డిసిపి శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ కవులకు, కళాకారులకు పురిటిగడ్డ, ఎంతో మంది కవులను ప్రపంచానికి అందించిన జిల్లా కరీంనగర్ అని, ఉద్యమాలకు కరీంనగర్ జిల్లా వేదిక అని పేర్కొన్నారు. దేశానికి ప్రదానమంత్రిగా సేవలందించిన పివి నర్సింహారావు, ప్రముఖ కవి, సాహితీవేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి, జానపద బ్రహ్మ మిద్దె రాములు, ప్రముఖ కళాకారులకు పుట్టినిల్లు మెట్టినిల్లు కరంనగర్ జిల్లా అని అన్నారు. కరీంనగర్ జిల్లా ప్రాముఖ్యతను, గొప్పదనాన్ని ప్రపంచానికి చాటేందుకు కరీంనగర్ కళోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ, దసరా పండుగ సంధర్బంగా జిల్లాలో తారా ఆర్ట్స్ అకాడమీ ఇంటర్నేషనల్ ఫోక్ అకాడమీ సారధ్యంలో కరీంనగర్ చరిత్రలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ, భారతీయ సాంప్రదాయ సాంస్కృతిక కళోత్సవాలు ఈ నెల 30 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పెద్దస్థాయిలో అంతర్జాతీయ ప్రతిభగల కళాకారులచే జానపద ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని 29 (కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు) రాష్ట్రాల జానపద కళాకారులతో పాటు అండమాన్ నికోబార్ దీవులకు చెందిన కళాకారులకు, మలేషియా, మారిషస్, సింగపూర్, ఇజ్రాయిల్ దేశాలకు చెందిన కళాకారులు ప్రదర్శనలు ఇస్తారన్నారు. ఇతర రాష్ట్రాలకు, దేశాలకు చెందిన 30 బృందాలు, కరీంనగర్ జిల్లాలోని 30 బృందాలు కళాత్సవాల్లో పాల్గొంటాయని, కళాకారులు సెప్టెంబర్ 29న కరీంనగర్‌కు చేరుకుంటారని అన్నారు. కళోత్సవాలను సెప్టెంబర్ 30న రాష్ట్ర పురపాలిక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్సవాల్లో ముగింపు రోజు అక్టోబర్ 2న ప్రముఖ చలనచిత్ర నటుడు చిరంజీవి, నటీ నటులు రాజేంద్రప్రసాద్, విజయ్ దేవరకొండ, రోజారమణి, రమ్యకృష్ణ, తనికెళ్ల భరణి, ఉదయభాను, శివారెడ్డి, ప్రముఖ గాయకులు చంద్రబోస్, మధుప్రియ, మౌనిక పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సంధర్బంగా మంత్రి కరీంనగర్ కళోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, నగర మేయర్ సునీల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, సుడా చైర్మన్ జి.వి రామకృష్ణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చల్ల స్వరూపారాణి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, డిసిపి శ్రీనివాస్, ఏసిపిలు తుల శ్రీనివాస్, కరుణాకర్‌రావు, ప్రతాప్, తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేశ్, సభ్యులు శ్రీనివాస్, చల్ల ప్రకాశ్ తదితరులున్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి



భారీ వర్షాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ జిల్లాలోని రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయితీరాజ్ సహ అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులతో క్షేత్ర స్థాయిలోని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని అదికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న కారణంగా ప్రజలను స్థానిక ప్రజాప్రతినిదుల సహకారంతో అప్రమత్తం చేయలన్నారు. ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రెవెన్యూ, పంచాయితీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్, ఆరోగ్య శాఖల అదికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయలన్నారు. ప్రధానంగా విద్యుత్ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పూర్తి అప్రమత్తతో ఉండాలని, తెగిపోయిన విద్యుత్ వైర్లు, నెలకొరిగిన విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌పార్మరల వద్ద జాగ్రత్తగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా గ్రామ లైన్‌మెన్లు, ఎఈలు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి రెండు గంటలకు ఒకసారి విద్యుత్ ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తద్వారా విద్యుత్ ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాల కారణంగా మానేరు, మూలవాగు, నక్కవాగు పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎస్ఆర్ఎస్‌పి ఇరిగేషన్ అధికారులు కూడ నీటి ప్రవాహ లెక్కలు గంటకోసారి వెల్లడించాలన్నారు. జలాశయాలు, చెరువుల గేట్లను ఎత్తి నీటిని వదిలే సమయంలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టలన్నారు. ఇప్పటికే భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూంలో 93986 84240 నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని కలెక్టర్ కోరారు. అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్త చర్యలకు సహకరించాలని ఆయన కోరారు.

**నేటి ప్రజావాణి రద్దు:** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో సోమవారం ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణితో పాటు మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజావాణి కార యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలెవ్వరు ప్రజావాణికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన చైర్మన్

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన చైర్మన్

**పరకాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి నీరు నిలవకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు.ఆదివారం పట్టణంలోని మమతనగర్,శ్రీనివాసకాలనీ ప్రాంతాలను పరిశీలించారు.కల్వర్టుల వద్ద చెత్తచెదారం పేరుకుపోయి వర్షపు నీరు రోడ్డుపై నిలిచిందని కౌన్సిల్, స్థానికులు దృష్టికి తెచ్చారన్నారు. వెంటనే స్పందించిన చైర్మన్ ప్రొక్లెన్ సహాయంతో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తుండడంతో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు అధికార యంత్రాంతం పట్టణ



ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నారని చైర్మన్ చెప్పారు. భారీ వర్షాలకు వరదల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బరోసా ఇచ్చారు. వర్షాల బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణి

**రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని కొలనుపల్లి గ్రామానికి చెందిన కడబోయిన సైదులుకు సీఎం సహాయం నుండి మంజూరైన చెక్కును ఆదివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుఆర్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, టిఆర్ఎస్ నాయకులు వంగాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపిలేని వర్షం ఉప్పొంగుతున్న జలాశయాలు

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా జనజీవనం అతలాకుతలమవుతోంది. వాగులు, వంకలు వర్షాలతో పొంగుపొర్లుతున్నాయి. సెలవు దినాలు కావడంతో ఇళ్లకు పరిమితమైన వారికి ఊరట కలిగించించింది. తప్పనిసరిగా బయటికి వెళ్లాల్సిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. నగర రోడ్లన్నీ జలమయ మయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. మరో రెండు రోజులు వర్షాల సూచన ఉంటుందని వాతవారణ శాఖ ప్రకటించింది. ఈ నేపద్యంలో జిల్లా అధికారులు అప్రత్తమై తగిన పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సగటున 7.4 సెంటీమీటర్ల వర్షం నమోదైంది. అత్యధికంగా చిగురుమామిడిలో 12.2 సెంటీమీటర్ల వర్షం, సైదాపూర్‌లో 11.5 సెంటీమీటర్లు, శంకరపట్నంలో 8.4, హుజురాబాద్‌లో 8.1, తిమ్మాపూర్‌లో 8.1, జమ్మికుంటలో 7.3, గంగాధర 4.6, రామడుగులో 4, చొప్పదండిలో 5.1, కరీంనగర్‌లో 7, మానకొండూర్ 6.2, వీణవంక 6 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం

మొదటి పేజీ తరువాయి

**- భారీ వర్షాలకు వరదలో కొట్టుకుపోయిన కారు**

**- ఇద్దరు మృతి... మరో ఇద్దరు సురక్షితం**



**వేములవాడ, ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వేములవాడ నియోజకవర్గంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం వేకువ జామున విషాదం చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా చల్‌గల్ నుండి హైదరాబాద్ బయలుదేరిన కారు వేములవాడ మండలం ఫాజుల్‌నగర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని కల్వర్టులో వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. కారులో ఉన్న నలుగురు ప్రయాణీకులలో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామానికి చెందిన బుర్ర గంగవ్వ కుటుంబం హైదరాబాద్‌కు ప్రయాణమయ్యారు. ఆదివారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో ఫాజుల్‌నగర్ కల్వర్టు వద్ద వాగులో కొట్టుకుపోయింది. గమనించిన స్థానికులు జెసిబి సహాయంతో డ్రైవర్ రిజ్వాన్ అదే గ్రామానికి చెందిన నరేష్‌లను తాడు సహాయంతో బయటకు తీశారు. గంగవ్వ ఆమె మనువడు కృతిక్ కారులోనే మరణించారు. పోలీసులు జెసిబితో కారును ఒడ్డుకు చేర్చి మృతదేహాలను స్థానికుల సహాయంతో బయటకు తీశారు. మృతదేహాలను చూసిన స్థానికులు కంటతడిపెట్టారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ప్రవాహంలో డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. వరద ప్రవహిస్తున్న ప్రాంతాలకు వెళ్ళవద్దని పోలీసులు హెచ్చరించారు.



# పార్టీని నమ్ముకున్న వారిని గుండెల్లో పెట్టుకునే నైజం కాంగ్రెస్‌ది

**- నమ్మిన వారిని నట్టేట ముంచే స్వభావం మీది**

**- మంథని డివిజన్ కాంగ్రెస్ నాయకులు**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేసిన వారికి ఏనాడు అన్యాయం జరుగలేదని ప్రస్తుతం టిఆర్ఎస్‌లో ఉన్న వారందరిని నాయకులుగా తయారుచేసింది కాంగ్రెస్ పార్టీఅనే విషయాన్ని టిఆర్ఎస్ నాయకులు మరువద్దని మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, ముత్తారం మండల అధ్యక్షుడు బాలాజీ, రామగిరి మండల అధ్యక్షుడు తొట చంద్రయ్య అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జడ్పీచైర్మన్ పుట్ట మధు పక్కన ఉన్న నాయకులు చేజారీ పోకుండా పక్కపార్టీ లపైన విమర్శలుచేస్తున్నాడని అదేవిధంగా ఒక నియంత నియంత పాలన గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు న్యాయవాద దంపతుల హత్యకేసు చేరటంతో దానిని ప్రజలు మరిచి పోవటానికి కాంగ్రెస్‌పార్టీ నాయకులపై విమర్శలు చేస్తున్నాడని వారు ఆరోపించారు. రౌడీయిజం, గుండాయిజం చేసిన వారిని కసాయి అంటారని నియోజకవర్గంలో కసాయి ఎవరనేది ప్రజలు తెలుసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారిని గుండెల్లో పెట్టుకుని తమ నాయకుడు శ్రీధర్‌బాబు చూసు కుంటాడని దీనికి నిదర్శనం సామాన్య కార్యకర్తగా ఉన్న పుట్ట మధును ఎంపిపిగా జడ్పీటీసీగా టికెట్టు ఇచ్చి గెలిపించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. బహుజన బిడ్డనని చెప్పుకుంటున్న జడ్పీ చైర్మన్ ఎస్సీ నాయకుడు బెల్లంకొండ కిష్టయ్యను పిపిసి పదవి ఇస్తే అతనికి దాని విలువ తెలియదని విమర్శించటం దళితజాతిని అవమానించటం కాదా అని వార న్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపైన చౌకబారు విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయ కులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, మద్దెల రాజయ్య, మంథని సత్యం, జనగామ నర్సింగ రావు, కాసిపేట బాపు, మంథని రాకేశ్, వాజిద్‌బాషా,ఆరెల్లి కిరణ్‌గౌడ్ ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణ ప్రజలు భారీవర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ఆదివారం మంథని మున్సిపల్‌పరిధిలోని లోతట్టు ప్రాంతాలను వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో కలిసి పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరినది, బొక్కలవాగు ప్రవాహం ఉధృతంగా ఉండటంతో పాటు భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ప్రజలు వర్షాల సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని అదేవిధంగా డ్రైనేజీల వద్దకు వెళ్లవద్దని ఆమె సూచించారు. గత వరదలను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వెంట కౌన్సిలర్ వికె రవితో పాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# 21-22సంవత్సరం లాభాలు ప్రకటించాలి

**35శాతం కార్మికులకు పంపిణీ చేయాలి: బిఎంఎస్ యాదగిరి**

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి సంస్థ 21-22 సంవత్సరంలోని ఆర్థిక లాభాలు వేంటనే ప్రకటించాలని, అదే విధంగా కాలయాపాన చేయ్యకుండా 35 శాతం లాభాల వాటాను కార్మికులకు పంపిణీ చేయాలని ఆదివారం బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు.వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్‌తో కలిసి అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్యలయంలో మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు రక్తంను చెమట రూపంలో అర్పిస్తూ నిత్యం ప్రాణాలను తెగించి బొగ్గు ఉత్పత్తిని సాధింస్తున్నారని, వారి కష్టంతో సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించడంలో కాయాపాన చేయ్యడం నిర్లక్ష్యం వీడి వేంటనే 21-22సంవత్సరం లాభాలు ప్రకటించాలని, అదే విధంగా 35శాతం వాటాను కార్మికులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 25 నుంచి వివిధ రూపాల్లో ఆదోళన కార్యక్రమాలను చేప్పట్టడం జరుగుతుందని, దానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి స్వామి,తదితరులున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కోర్టు సబార్డినేట్ పరీక్ష

రామగిరి-ప్రభాతవార్త



సెంటినరీ కాలనీ మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మూడో రోజు ఆదివారం జరిగిన కోర్టు సబార్డినేట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలో గతమూడు రోజులుగా నిర్వహిస్తున్న విషయం విధితమే, కాగా ఆదివారం నిర్వహించిన కోర్టు సబార్డినేట్ పోస్టుల పరీక్షకు మొత్తం 140 మందికి గాను 86 మంది అభ్యర్థులు హాజరుకాగా వారిని ముందుగానే క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష రాయడానికి అనుమతించారు. అదే విధంగా ఈ పరీక్షను గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి రాజ్‌కుమార్ పరిశీలించారు. కాగా పరీక్షా నిర్వహణలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రామగిరి ఎస్సై కటికె రవి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారని కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# సత్యశోధన సభను విజయవంతం చేయండి

**- నిర్వాహణ కమిటీ కన్వీనర్ శంకర్‌లాల్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఈనెల 25న మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన సత్యశోధన సభను నియోజకవర్గంలోని ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని సభ నిర్వాహణ కమిటి కన్వీనర్ తగరం శంకర్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సత్యశోధనకు సమాజ్ అనే అంశంపైన నిర్వహించే సభకు బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కదిరె కృష్ణ హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి మంథని నియోజకవర్గం వ్యాప్తంగా కార్యక్రమ నిర్వాహణ కమిటీని రూపొందించటం జరిగిందన్నారు. నియోజకవవర్గం కన్వీనర్‌గా శంకర్‌లాల్, కోకన్వీనర్లుగా నల్లవెల్లి శంకర్, మేదరబోయిన కుమార్, చెల్కల ఆశోక్, గుంటిపల్లి సమ్మయ్య, వర్ష బక్కన్న, శీలం లక్ష్మణ్, ఆజ్మీర సమ్మయ్య, కుడుదుల రాజబాపు, బొట్టిలి వెంకన్న, శ్రీపతి బాపు, జువాజి తిరుపతి ఉ ంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# లోతట్టు ప్రాంతం జలమయం
# శ్రమదానం చేసిన ఎస్ఐ వెంకటేశ్వర్లు

**- వరద నీటితో ముంపుకు గురైన ఇళ్ళు... వెంటనే స్పందించిన పోలీసు రెవెన్యూ అధికారులు**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని రత్నాలకుంట క్రింది భాగంలో గల ఎస్టీ కాలనీలోకి వరద నీరు పోటెత్తడంతో సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు



హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని స్వయంగా శ్రమదానం చేసి వరదనీటిని దారి మళ్లించారు. రెవెన్యూ అధికారులు, సర్పంచ్ గాండ్ల సుమతి ఆ కాలనీవాసులను పునరావాస కేంద్రానికి తరలించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ పార పట్టి నీటిని దారి మళ్లించి వరదకు అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను స్వయంగా తొలగించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు నాయకత్వ
# లక్షణాలను అలవర్చుకోవాలి

**- సాంఘిక సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:



నేటి తరం విద్యార్థులు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని చొప్పదండి జడ్పీటీసీ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల కళాశాలలో స్వచ్ఛ గురుకులం ముగింపు సందర్భంగా గురుకుల విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. తాను కూడా సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో చదువుకున్నానని గురుకులంలోని ఉపాధ్యాయులు విద్యార్థి దశ నుండే మాకు నాయకత్వ లక్షణాలను నేర్పించారని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల శాఖ, గిరిజన మైనార్టీ ల గురుకులాలను ఏర్పాటు చేసి విద్యారంగానికి పెద్దపీట వేసిందని అన్నారు.గురుకులాల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు విశిష్ట కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుని ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రను
# విజయవంతం చేయాలి

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ పిలుపు**

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ బిజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు నాలుగో విడత ప్రజా సంగ్రామ యాత్ర కొనసాగుతుందని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. ఈ యాత్ర ఈనెల 12 నుండి ఉదయం 10 గంటలకు కుత్బుల్లాపూర్ రాంలీలా మైదానంలో ప్రారంభయాత్రకు ముఖ్య అతిథులుగా బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సల్ హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. యాత్ర పది రోజుల వరకు ఉంటుందని అన్నారు. ఈనెల 22న ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో సంగ్రామ యాత్ర ముగుస్తుందని అన్నారు. బిజేపి నాయకులు అభిమానులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని అన్నారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎస్సై సతీష్ తండ్రి

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న చిర్ర సతీష్ తండ్రి ఎల్లయ్య (58)ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కొత్తూర్ గ్రామంలో ఎల్లయ్య ఇంట్లో మెట్ల పైనుండి జారిపడి మృతి చెందారు. ఆయన మృతి పట్ల కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సై చిర్ర సతీష్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్‌లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## వర్షానికి కొట్టుకుపోయిన కొత్తపేట రహదారి

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలంలో కొత్తపేట గ్రామానికి వెళ్లే రహదారి భారీగా కొట్టుకుపోయింది. ఈ వర్షాకాలంలో ఈ రహదారి నాలుగుసార్లు కొట్టుకు పోయింది. పూర్తిస్థాయి నాణ్యతతో రహదారిని నిర్మించక పోవడంతో తరచూ వర్షాలకు రహ దారి కొట్టుకు పోతుందని గ్రామస్తులు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి గ్రామానికి వెళ్లేందుకు పూర్తిస్థాయి కల్వర్టుతో రహదారి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 13న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

దసరా సెలవుల్లో బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలని ఈ నెల 13న అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఖాళీలు చేపట్టకపోవడం వల్ల విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని విద్యార్థుల విద్యను దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ప్రకృతి విపత్తు ద్వారా ఆగయ్యను ఆదుకుంటాం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మండలంలోని కుక్కలగుడూర్ పిడుగు పడి ఆవులను నష్టపోయిన కందుల ఆగయ్యను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదివారం పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలను ఆయన ఆగయ్యను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఆవులున్నాయని, ప్రమాదం ఏ సమయంలో ఏ విధంగా జరిగిందని ఆయన వివరాలను సేకరించారు. ప్రకృతి విపత్తు ద్వారా ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, అలాగే మంత్రి దృష్టికి కూడా తీసుకుపోయి అన్ని విధాలుగా ఆదుకునేందుకు తోడ్పడుతానని ఆగయ్యకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, స్థానిక సర్పంచ్ గోంద్ర చందర్, ఇతర నాయకులు తంగెడ నఅనిల్ రావు, ఇంజపురి నవీన్, అల్లం రాజయ్య, మదన్ మోహన్ రావు, పొన్నం సాగర్, ముల్కాల కొంరయ్య, కట్టెకోల వేణుగోపాల్ రావు, పొన్నం సత్తయ్య, ఎండి.సర్వర్, కొప్పు రాజేశం, సాగర్ రావు, రాయమల్లు పలువురు టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. మరోవైపు కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి కూడా కందుల ఆగయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

## సినీ నటుడు క్రిష్ణం రాజ్ మృతి పట్ల సీనియర్ కళాకారుల సంతాపం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



ప్రముఖ సినీ నటుడు రెబల్ స్టార్ క్రిష్ణం రాజ్ మృతి చెందడం పట్ల రామగుండం ప్రాంత సీనియర్ కళాకారులు మేజిక్ రాజా, దామెర శంకర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. శ్రీశైలం సినిమాలో ఆయనతో కలిసి నటించిన విషయాన్ని వారు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శ్రీవీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ నూతన కమిటీ నియామకం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని సాయిరాంపుర కాలనీ శ్రీవీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ ఆర్గనైజేషన్ నూతన కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా బొమ్మెన విజయ్, ఉపాధ్యక్షులు కోమురోజు గణేష్, ప్రధాన కార్యదర్శి ఎదులాపురం లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాజోజి శ్రీనివాస్, కోశాధికారి కాంబోజి విజయ్‌లు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా చెక్కపల్లి రాజం, ఎలక్షన్ కమిటీ రాధారపు సత్యనారాయణ, సుదర్శనాచార్యులు, గాండ్లోజి రాజన్న, పొలాస మురళి, లక్కాకుల సద్గురు, దర్శనాల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లోని ధూళికట్ట గ్రామంలో మోతే కొమరమ్మ బొంగోని సతీష్, పెంచాలా అంజమ్మకు చెందిన ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తహసీల్దార్ నాగరాజమ్మ తెలిపారు.భారీ వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాతిల్లల్లో నివాసం ఉండరాదని సూచించారు.

## వీల్ చేర్‌ల బహుకరణ

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



పోలియో వల్ల కాళ్లు పడిపోయి నడవటానికి ఇబ్బంది పడుతున్న బసంతనగర్‌కు చెందిన గుమ్ముల రాజేష్, పక్షవాతం వల్ల ఇబ్బంది పడుతున్న బొల్లం చంద్రమౌళికి ఆలయ ఫౌండేషన్ ద్వారా వీల్ చేర్‌లను బహుకరించారు. మధ్య ప్రదేశ్ ఐఎఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ కమీషనర్ అయినటువంటి పరికిపండ్ల నరహరి బసంతనగర్‌లో ఆదివారం బాధితులకు వీల్ చైర్లను అందజేశారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా అర్హులైనటువంటి వారికి సహాయం చేసేందుకు ఎప్పుడూ ముందుంటామని నరహరి పేర్కొన్నారు. ఆలయ ఫౌండేషన్ సభ్యులు మల్క రామస్వామి, పరికిపండ్ల రాం, పరికిపండ్ల లక్ష్మణ్, కన్నం వెంకటేష్, కీర్తి నాగార్జున, వంశీ, క్రిష్ణ, కన్నం తిరుపతి, తువ్వ శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఈ నెల 14న మండల సర్వ సభ్య సమావేశం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



ఈ నెల 14వ తేదీ బుధవారం రోజున ఉదయం పదకొండు గంటలకు చిగురుమామిడి మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ సర్వసభ్య సమావేశంనకు మండలంలోని పదిహేడు గ్రామాలకు చెందిన సర్పంచ్, ఎంపిటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొంటారని అన్నారు. కావున సమస్త అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపిడీఓ కోరుతున్నారు. గ్రామాల్లో ఇటీవల నెలకొన్న పలు సమస్యలపై అధికారుల, ప్రజాప్రతినిధలతో సర్వసభ్య సమావేశంలో చర్చలు, తగు తీర్మాణాలు చేయబడతాయని సమాచారం.

## రేణుక ఎల్లమ్మగుడికి విరాళం

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం మండల కనక లక్ష్మి వెంకటస్వామి దంపతులు 10,116 రూపాయల నగదును ఆలయ కమిటి నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్షులు పెరుమండ్ల రాజాగౌడ్, ఉపాధ్యాక్షులు బొడిగే రాజేశంగౌడ్, రేణుక ఎల్లమ్మ దేవాలయం అద్యక్షులు పెరుమాండ్ల కనుకయ్యగౌడ్, ఉపాధ్యాక్షులు బీసవేణి రాజశేఖర్ గౌడ్, బొడిగే లస్మగౌడ్, బిసవేణి ఒదేలు, పికిలిక రామూర్తి గౌడ్, బీసవేణి పర్శరాములు గౌడ్, పెరుమండ్ల సత్యంగౌడ్, బీసవేణి రాజేశంగౌడ్, బొడిగే రాజశేఖర్ గౌడ్, పెరుమండ్ల తిరుపతిగౌడ్, మండల సాగర్, తదితరులు పాల్గోన్నారు.

## కెసిఆర్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలి

### - టిఆర్ఎస్ పార్టీ మాజీ అద్యక్షులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్

**చొప్పదండి ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు దేశ రాజకీయాల్లోకి వచ్చి కీలక పాత్ర పోషించాలని టిఆర్ఎస్ పార్టీమాజీ మండల అద్యక్షులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కెసిఆర్ తెలంగాణ పథకాలన్ని దేశ వ్యాప్తంగా అమలు చేసి దేశాన్ని ఉన్నత స్థానం నిలబెట్టాలని దాని కోసం యావత్ భారతదేశం యువత మొత్తం ఎదురు చూస్తుందని అన్ని రాష్ట్రాల్లో ఉన్నటువంటి రైతులకు తెలంగాణ రైతన్నవిధివిధానాలను ప్రవేశపెట్టినట్లయితే ఆ పథకాల ద్వారా రైతులంతా బలోపేతం చెందాలని దేశవ్యాప్తంగా అందరూ కోరుకుంటున్నారని వెంటనే కెసిఆర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆలోచించకుండా దేశ రాజకీయాలకు రావాలని నూతన పార్టీ ఏర్పాటు చేయాలని చెప్పి కూడా యావత్ తెలంగాణ యువత పక్షాన బలంగా కోరుకుంటున్నామని బందారపు అజయ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

## ఆగి ఉన్న లారీ ఢీకొని వ్యక్తి మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా మండలం అప్పన్నపేట శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అప్పన్నపేట ఫ్లైవోవర్ సమీపంలో టిఎస్ 08 యూఎఫ్ 9657 అనే నెంబర్ కల లారీ రోడ్డు పక్కన పార్కింగ్ లైట్లు వేయకుండా నిలిపి ఉంచగా వెనుక నుంచి ఏపి 15 ఏవి 3218 అనే నంబర్‌గల ద్విచక్ర వాహనం నడుపుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన బూర్గు రాజేశ్ తండ్రి రాయమల్లు (25) రాత్రి 10 గంటలకు ఢీకొట్టింది. ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బసంత్‌నగర్ ఎస్ఐ మహేందర్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి బూర్గు రాయమల్లు ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ అయిన బూతగడ్డల రాజకుమార్ తండ్రి నర్సయ్య మీద కేసు నమోదు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ తెలిపారు.

## గోపాల్‌పూర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:**

కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాలపూర్ గ్రామ శివారులోని చెక్ డ్యాం వద్ద ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామ శివారు ప్రాంతంలో గల చెరువు చెక్‌డ్యాంలో సుమారు 25 ఏళ్లలోపు గల యువకుడి మృతదేహం పడి ఉందన్నారు. దాదాపు 3 రోజుల క్రితం చనిపోయి ఉండడం వల్ల మృతదేహం కుళ్లిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నట్లు చెప్పారు. తెలిసినవారు ఎవరైనా కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు సంప్రదించాలని సిఐ కోరారు. పంచాయితీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు సిఐ వివరించారు.

# స్వచ్ఛ గురుకులం నిరంతరం కొనసాగాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

**చొప్పదండి ప్రభాతవార్త:**

సాంఘిక సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకులలో ఈ నెల 5 నుండి 11వరకు నిర్వహించిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు నిరంతరం కొనసాగించాలని ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా చైర్‌పర్సన్ మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ ఎల్ స్వాతి అద్యక్షతన నిర్వహించిన స్వచ్ఛ గురుకుల ముగింపు సమావేశంలో వారు పాల్గొని విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి




బహుమతులను అందజేసి మాట్లాడారు. విద్యార్థులు తమ గదులను, బాత్రుములను చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతివిద్యార్థి నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరు చుకుని ఉపాధ్యాయుల సూచనల మేరకు విద్యారంగంలో రాణించాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. నేటి నవీన కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముం దంజలో ఉన్నారని అన్నారు. యాబై శాతం చట్ట సభల్లో మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ తాళ్లపల్లిశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గురుకుల కళాశాలకు డ్రైనేజి సమస్య ఏర్పడిందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహకారంతో సమస్యను పరిష్కా రిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమికుంట సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత, పెరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్, ట్రస్మా మాజీ కోశాధికారి కుర్మచలం రత్నాకర్, పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వచ్ఛ గురుకులం పై విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి.

## విజయవంతంగా ముగిసిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




పట్టణంలోని అల్లమయ్యగుట్ట వద్ద గల తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ గురుకుల కార్య క్రమం వారం రోజుల పాటూ జరిగాయి. ప్రతి రోజు వివిధ రకాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. చివరి రోజు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ విద్యార్థులు ప్రతిభను, కృషిని, అధ్యాపకుల సహకారాన్ని కొనియాడారు. కళాశాలలో వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంధం గంగాధర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ఇంటిపై కూలిన వృక్షం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అదే గ్రామానికి చెందిన శీలం మల్లారెడ్డి ఇంటిపై కూలి పోవడంతో ఇంటిపై ధ్వంసం కాగా, ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని గ్రామస్థులు తెలిపారు. వర్షానికి దెబ్బతిన్న ఇంటికి వెంటనే డబుల్ బెడ్ రూం మంజూరు ఇప్పించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, ఎంపిటిసి పద్మలత రమేష్‌లు డిమాండ్ చేశారు.



## వేములవాడలో శాఖాహారుల ర్యాలీ

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడలో ఆదివారం శాకాహారుల ర్యాలీ చేపట్టారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూ మెంట్స్ ఇండియా ఆధ్వ ర్యంలో వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు శాఖాహారంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీగా వెళ్లారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద శాఖాహారంపై అవగాహన కల్పించారు. శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. మాంసాహారం తినడం వల్ల చైనాలో కరోనా వైరస్ పుట్టిందని పేర్కొన్నారు. మానవుడు పూర్తి ఆరోగ్యం పొందాలంటే శాఖాహారం తింటూ ధ్యానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరికొండ వెంకటరమణ, పుల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.



# కోరుట్లలో భారీ వర్షం

### 38.6మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

### లోతట్టు ప్రాంతాల జలమయం

**కోరుట్ల, ప్రభాతవార్త**





కోరుట్ల పట్టణంతో పాటూ మండలంలో శనివారం రాత్రి నుండి ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టణంలో 38.6మిల్లీ మీటర్ల భారీ వర్షం నమోదయ్యింది. పట్టణంలోని పూల్‌వాగు ఉదృతంగా ప్రవహించగా, పట్టణ శివారులోని ముత్యాలవాడ, ఆదర్శనగర్, గోవిందగరికాలనీ, ప్రకాశంరోడ్, నక్కలగుట్ట ప్రాంతాలు నీటమునిగాయి. మద్దుల చెరువు మత్తడి దూకి ప్రవహిస్తుండగా, పాలమాకుల చెరువు, చిలుక చెరువు, తాళ్ల చెరువు నిండు కుండలా మారాయి. ఇంకా రెండు రోజుల పాటూ వర్షాలు ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ సూచించారు. మండలంలోని కల్లూర్ గ్రామ శివారులోని వాగు బ్రిడ్జిపై నుండి ప్రవహించగా రాకపోకలకు అంతరాయం కలిగింది. మండలంలోని ధర్మారం గ్రామ శివారులోని వాగు ఉదృతంగా ప్రవహిసు_ంది. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి.

## యోగతో మానసిక ప్రశాంతత కల్గుతుంది

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**




యోగతో మానసిక ప్రశాంతత కల్గుతుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. పట్టణంలోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో 9వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల యోగసన క్రీడా పోటిల విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా రెతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, వెలుమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల రామారావు, హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగపై ప్రజలకు అవగాహన కల్గించేలా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరం అన్నారు. శారిరకు రుగ్మతలను దూరం చేస్తుందని అన్నారు. అనంతరం బహుమతులను అందజేశారు. మున్సిపల్ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, మనోజ్, గోపాల్‌రావు, చంద్రయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం, రాకపోకలకు అంతరాయం

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**



వీర్నపల్లి మండలంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. వాగులు, వంకల్లో వరద ఉప్పొంగింది. వీర్నపల్లి పెద్దవాగు, అడవిపదిరవాగు ఉదృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. గర్జనపల్లిలో మూలవాగుకు వరద నీరు పోటెత్తింది. పంట పొలాలకు గండ్లు పడడం, పత్తిపంటలో నీరు నిలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బావుసింగ్‌నాయక్‌తండాకు చెందిన రాజు, కంచర్లకు చెందిన పర్శరాములు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శర్మాన్‌నాయక్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. 13 జిల్లాల్లో ఆపేసిన స్పౌస్ ప్రక్రియను పరిష్కరించాలన్నారు. 317 జీవోతో అన్యాయం జరిగిన ఉపాధ్యాకులను స్వంత జిల్లాకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి వేచిచూస్తున్న పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరారు.

## జర్నలిస్ట్ విజయ్‌కు సన్మానం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ నిరంతరం సేవా మార్గంలో నడుస్తూ విశిష్ట సేవలందించినందుకు గానూ ఓమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షుడు నరేంద్ర పన్నీరు బృందం జర్నలిస్ట్ పాటిల్ విజయ్‌ను సన్మానించి, మెమెంటో అందజేశారు. తెలంగాణలో సామాజిక సేవలు చేస్తున్న వారికి గుర్తించి వారిని సన్మానించి మెమెంటోను అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అవార్డును అందుకున్న విజయ్‌ను పాత్రికేయులు మంచికట్ల కుమార్, వికాస్‌రావ్, సందీప్‌పాటిల్, ప్రదీప్ పాటిల్‌లు అభినందించారు.

## ఎలాబాక రెడ్డి సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం ఎలాబాక గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షునిగా మాడ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎలాబాక గ్రామంలో రెడ్డి కులస్థులతో పాటు సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కాంతారెడ్డి, బిజెపి నేత గౌతం రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఉపాధ్యక్షులుగా కళ్ళెం సత్యనారయణ రెడ్డి, చింతల శంకర్ రెడ్డి, సెక్రటరీగా పెద్ది రవీందర్ రెడ్డి, డైరెక్టర్లుగా కాంతరెడ్డి, శంకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... నా ఎన్నికకు సహకరించిన రెడ్డి కులస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. .

## దశ దిశ మార్చేది విద్యార్థి దశ

### - రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



దశ దిశ మార్చేది విద్యార్థి దశని రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని స్థానిక సాంఘిక, సంక్షేమ పాఠశాల, కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిభారత పౌరులుగా భవిష్యత్ సమాజంలో ప్రధాన భూమిక పోషించేటువంటి విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసు వారు నిర్వర్తించే విధులు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం వలన వారు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్‌లో వారు ట్రాఫిక్ నియమాలు పాటించడమే కాకుండా ఇంటి దగ్గర వారి కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ నియమాల గురించి వివరించి ఖచ్చితంగా పాటించేలా సూచిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు అడిగిన సందేహాలపై అధికారులు సమాధానాలు తెలిపారు.

## మరణించిన వీఆర్‌ఏల ఆత్మశాంతి కోసం మౌనం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



గత నెల 25 నుండి వీఆర్‌ఏలు చేస్తున్న సమ్మె నేటితో 49 రోజులు పూర్తయినా కూడా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేరతాయో లేదోనని తీవ్ర మనోవేధనకు గురై ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 29 మంది వీఆర్‌ఏలు మరణించడం జరిగిందని వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నామని వీఆర్‌ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసిఆర్ మేల్కోని తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచైర్మన్ పంజాల జనార్థన్, కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారి దర్గుల మధుకర్, సమన్వయ కర్తలు ఆడిచర్ల తిరుపతి, భోగం విష్ణువర్థన్, మీనుగు సదానందం, భాషబోయిన రాజకొమురయ్య, పెనుకుల రాజమల్లు, కర్నె రమేష్, చింత కొమురయ్య, మాదాసు రమ, ధార కౌసల్య, చర్లపల్లి కవిత, గూడెపు కవిత, గుత్తికొండ లింగయ్య, గుత్తికొండ సంపత్, పర్లపల్లి కనకయ్యలు పాల్గొన్నారు.

## వివేకానందుని విగ్రహానికి పాలాభిషేకం

చందుర్తి, ప్రభాతవార్త :



చికాగో ప్రసంగానికి ఆదివారంతో 128 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. 1893 సెప్టెంబర్ 11న స్వామి వివేకానంద అమెరికాలోని చికాగోలో జరిగిన విశ్వసర్వమత మహాసభలకు హాజరై భారతదేశ గొప్పతనాన్ని సనాతన ధర్మం యొక్క ఔన్నత్యాన్ని భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విలువలను, విశిష్టతను ప్రపంచ దేశాలకు తెలియజేయడం జరిగిందన్నారు. భారతదేశ కీర్తి, ప్రతిష్టలను విశ్వవ్యాప్తి చేసి ప్రసంగించి నేటితో 128వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వివేకానందుని చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు పాటి సుధాకర్, లోకోజు సతీష్, మూడపెల్లి ముకేష్, చెన్నమనేని జగన్‌రావు, గాండ్ల లచ్చయ్య, వంశీ, శివతేజలు పాల్గొన్నారు.

## ఇండోర్ క్రీడలు ప్రారంభోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధి యైటింక్లయిన్‌కాలనీలోని స్థానిక సిఇఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2022-23కు గాను ఇండోర్ క్రీడలైన షటిల్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ ఆటల పోటీలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. ఈ ఇండోర్ క్రీడల ప్రారంభోత్సవానికి ఏరియా జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడలను క్రీడా స్ఫూర్తితో నిర్వహించుకోవాలని జిఎం మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారుల తరుపున జిఎంను టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణాధికారి రాజారెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి వంశీధర్, కో ఆర్డినేటర్ రవి, క్లబ్ సెక్రటరీ హమీద్, క్రీడాకారులున్నారు.

## రాం రాజయ్యకు బహుజన టీచర్స్ ఫెడరేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు

### - బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కమ్ము రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



గత కొంతకాలం నుండి హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతం నుండి రాం రాజయ్య అనే ఉపాధ్యాయుడు బహుజన ఉపాధ్యాయ సంఘం పేరును వాడుకుంటూ ఆర్‌టిఐ యాక్టల పేరుతో ప్రజలను, ప్రజా ప్రతినిధులను అధికారులను, బ్లాక్ మెయిల్ చేస్తూ విచ్చల విడిగా అడ్డు అదుపు లేకుండా ప్రవర్తిస్తున్నడని, అతనికి బహుజన టీచర్స్ ఫెడరేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆ సంఘ నాయకులు తెలిపారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... బహుజన టీచర్స్ ఫెడరేషన్ సంఘం పేరు వాడుకొని రాంరాజయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇష్టారాజ్యంగా అధికారులను వేధిస్తూ ఒక సైకోల ప్రవర్తిస్తున్నడని వారు అన్నారు. తనకు మా సంఘంలో ఎలాంటి పదవి లేదని, పదవి లేకుండా బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిని అని మా సంఘం పేరు వాడుకుంటూ ఉన్నత అధికారులకు ఫోన్‌లు చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నడని, తనకి మానసిక పరిస్థితి బాగా లేకపోవడం మూలంగా అలా ఉన్నడని కొంత మంది మిత్రులు చెప్పడం మూలంగా ఇన్ని రోజులు అలా ప్రవర్తిస్తున్న ఎన్ని రోజులుగా మౌనంగా ఉన్నామన్నారు. మేము ఇలా మౌనంగా ఉండటం వల్ల రోజు రోజుకి మార్పు కాదు కాదా...? హద్దు అదుపు లేకుండా అతని ప్రవర్తన మితి మించిపోతుందని రాజ్యాంగ బద్ధంగా ఏ వ్యక్తికైన సంఘం పెట్టుకునే హక్కు ఉందని, తనకి సంఘం కావాలి అనుకుంటూ తనకు నచ్చిన సంఘం పేరు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఎలాంటి కార్యక్రమాలు చేసుకున్న మాకు అభ్యంతరం లేదని అన్నారు.కనుక ఇక నుండి రాం రాజయ్య అనే వ్యక్తి బహుజన టీచర్స్ ఫెడరేషన్ పేరు వాడుకోవడం మానుకోవాలని కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్ అన్నారు. ఇకనైనా మా సంఘం పేరుతో ఎలాంటి పనులు చేసిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## గుడిచెరువులో మునిగి వ్యక్తి మృతి

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ రాజన్న ఆలయ గుడి చెరువులో మునిగి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ నెల 10వ తేదీ శనివారం నాడు సాయంత్రం 6.30నిమిషాల ప్రాంతంలో వినాయక నిమజ్జనం పూర్తయిన అనంతరం మద్యం మత్తులో వేములవాడలోని శివపార్వతిపురంకు చెందిన జనగామ నాగరాజు(22) అనే వ్యక్తి ఇనుప కడ్డీల కొరకై వినాయక నిమజ్జన ప్రదేశంలో నీటిలోకి దిగి మునిగిపోగా ఆదివారం ఉదయం అతని మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు.

## ముత్తారం మండలంలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - తహశీల్దార్ ఆర్.పద్మావతి - భారీ వర్షాల నేపథ్యంలో తహశీల్దార్

ముత్తారం, ప్రభాతవార్త.



భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ముత్తారం మండలంలోని ప్రజలు, ప్రధానంగా మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఆర్.పద్మావతి ఒక ప్రకటనలో సూచించారు. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల క్రమంలో ఎల్‌ఎండి గేట్లు ఎత్తడంతో మానేరు నది ప్రవాహం పెరిగిందని తెలిపారు. దీంతో పరివాహక ప్రాంతాలైన మండలంలోని ఓడేడు, పారుపల్లి, అడవీ శ్రీరాంపూర్ ఖమ్మంపల్లి గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో పాత మట్టి గోడల ఇండ్లలో ప్రజలు నివాసం ఉండవద్దని, కూలే అవకాశమున్న వాటికి మరింత దూరంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంబాలకు ఎలక్ట్రికల్ షాక్ వచ్చే అవకాశం ఉన్నందున వాటిని తాకొద్దని, రైతులు పంట పొలాలకు వెళ్లే సమయంలోనూ విద్యుత్ స్తంబాలు, మీటర్లు, స్టార్టర్లను తాకరాదని, వాగులు, కాలువలు వరద ప్రవాహంతో ఉన్నందున వాటిని దాటేందుకు ప్రయత్నం చేయవద్దని సూచించారు. అవసరమైతే తప్ప అనవసరంగా ప్రయాణాలు చేయవద్దని చెప్పారు. తీవ్ర వర్షా ప్రభావం ఉన్నందున పిల్లలు బయటకు వెళ్లకుండా చూసుకోవాలని, నీటిలో ఆడేందుకు సరదాగా వెళ్లి ప్రమాదాల భారీన పడే అవకాశం ఉన్నందున పిల్లల అప్రమత్తంగా ఉండాలని, నీటితో నిండి ఉన్న చెరువులు, కుంటల వద్దకు చూసేందుకు వెళ్లరాదని, అందులో ఆటలాడరాని సూచించారు.

## ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 13న నిర్వహించే ' ఛలో అసెంబ్లీ ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండల డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ వేణు, ఎస్ సంపత్‌లు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ దసరా సెలవులలో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, జీ.వో 317 బాధితులకు న్యాయం చేయాలని, సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, పాఠశాలలో సర్వీస్ పర్సన్ ను నియమించాలనే ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం నిర్వహించే ' ఛలో అసెంబ్లీ ' కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ ఇల్లందకుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ వేణు, ఎస్ సంపత్, ఉపాధ్యాయులు జె.వీరస్వామి, వెంకట్రాజం, సమ్మిరెడ్డి, మారుతి, మల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానత్వం చాటుకున్న మోర్రాపూర్ సర్పంచ్ దేవేందర్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలం లోని మోర్రా పూర్ గ్రామానికి చెందిన బదావత్ రజిత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ దయనీయ పరిస్థితి చూసి చలించిన సర్పంచ్ దేవేందర్ తనవంతు సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం ఇరవై అయిదు కిలోల బియ్యం అందజేసినట్లు తెలిపారు. అలాగే బదనకల్ గ్రామానికి చెందిన సురభి వెంకటేశ్వరరావు కుటుంబీకులు ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేయగా, ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్న సర్పంచ్ దేవేందర్‌కు రజిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. మానవతా హృదయులు, దాతలు, ఎవరైనా స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని సర్పంచ్ కోరారు.

# భారీ వర్షాలతో అప్రమత్తమైన అధికారులు

**- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, మానేరు నదులు**



**మంథని - ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మంథని ప్రాంతం మళ్లీ వరద ముంపుకు గురవుతుందనే భయంతో ఆందోళనకు గురవుతున్నారు. భారీ వర్షాలకు తోడు గోదావరినది, మానేరునది ఉధృతంగా ప్రవహించటంతో పాటు మంథని పట్టణానికి ఆనుకొని ప్రవహిస్తున్న బొక్కలవాగు సైతం ఉధృతంగా ప్రవహిస్తుంది. గత రెండునెలల క్రితం మంథని పట్టణాన్ని వరదలు ముంచెత్తటంతో దాని నుండి ఇంకా ప్రజలు కోలుకోకముందే మళ్లీ వరదముంపు భయం వారిని వెంటాడుతుంది. గతంలో మాదిరిగా కాకుండా ఈ సారి అధికారులు ముందస్తుగా అప్రమత్తమైయ్యారు. మంథని పైన ఉన్న బ్యారేజీల గేట్లు ఎత్తివేయటంతో పాటు లోయర్ మానేరుడ్యాం గేట్లు ఎత్తివేయటంతో రెండు నదులు ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తున్నాయి. దీనిలో అప్రమత్తమైన మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ ఆదివారం తన సిబ్బంది ద్వార ఇతర సోషల్‌మీడియా ద్వార మండల ప్రజలను అప్రమత్తం చేశారు. మండలంలోని గోదావరినది పరివాహక గ్రామాలైన బెస్తెపల్లి, పోతారం, ఉప్పట్ల, విలోచవరం, ఖానాపూర్, ఖాన్‌సాయిపేట, ఎక్లాస్‌పూర్, చిన్నఓదాల, నాగెపల్లి, అడవిసోమన్‌పల్లి తదితర గ్రామాల ప్రజలను ఆయన పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశారు. అదేవిధంగా మంథని పట్టణంలోని బొక్కలవాగుకు ఇరువైపుల ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా జాగ్రత్తగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు.

# ఐఐటి అడ్వాన్స్‌డ్-2022 ఫలితాలలో అల్ఫోర్స్ సంచలనం

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త::** ఐఐటి అడ్వాన్స్‌డ్ 2022 ఫలితాలలో అల్ఫోర్స్ విధ్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు విధ్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక వావిలాలపల్లి అల్ఫోర్స్ జూనియర్ కాలేజీలలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి వివిధ ర్యాంకులు సాధించిన విధ్యార్థుల వివరాలను వెల్లడించారు. వివిధ కేటగిరీల్లో వివరాలిలా ఉన్నాయి.. ఈశ్వర్ రాథోడ్ 625 వ ర్యాంకు, విశ్వనాథ్‌రెడ్డి 658, సాత్విక్ 758, సాయి కౌశిక్ 926, నిష్కాంత్‌రెడ్డి 961, అజ్మీరా గగన్ నాయక్ 1093, ఆర్యా 1124, దీక్షిత్ నాయక్ 1269, ముదావత్ శ్రీరామ 1285, నవదీప్ 1822, సిరిచందన 2209, విజయ్ సాత్విక్ 2302, కె.దీరజ్‌రెడ్డి 2777, అపూర్వ 3020, హర్షిత్ 3390, విరినిచి 3624, సాయిశివ చరణ్ 3804, సుప్రీమ్ 3813, చైతన్య 4222, ఆకాష్






4250, కార్తికేయ 4439, లాస్య 4827, అభిజ్ఞ 4852, శశిప్రీతమ్ 4967, శ్రీ రేష్మిత 5080, రాజవిఘ్నేష్ 5111, కళ్యాణ్ సాత్విక్ 5172, శార్వాణి 5949, వికాస్ కుమార్ 7336, ప్రీతమ్ కుమార్ 8765, సాయి రోహణ్ 26 (పిఆర్ఇపి), సుష్మా సుల్తాన్ 1065 (పిఆర్ఇపి), ఐశ్వర్య దీపిక 1818 (పిఆర్ఇపి), గంధం హర్షిణి 2283 (పిఆర్ఇపి), అభినవ్ 2636 (పిఆర్ఇపి), రిష్విత్ 3380 (పిఆర్ఇపి) ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. 5 వేల లోపు 30 మంది విధ్యార్థులు , 10 వేల లోపు 36 మంది విధ్యార్థులు ర్యాంకులు సాధించడం విశేషమన్నారు. పటిష్ట ప్రణాళితో విద్యాభోధన, విధ్యార్థుల అకుంఠిత దీక్ష, పట్టుదలతో ఐఐటి అడ్వాన్స్‌డ్ 2022 ఫలితాల్లో ఘన విజయం సాధించగలిగినట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో అద్భుత ర్యాంకులు సాధించిన విధ్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# చందుర్తి మండలంలో భారీ వర్షం

**- ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు**





**చందుర్తి, ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చందుర్తి మండలంలో చెరువులు, కుంటలు పూర్తిస్థాయి నిండి మత్తడి దూకుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలో దిగువన ఉన్న ఇండ్లలోకి వరదనీరు రావడంతో లోలపు హన్మాండ్లు, మర్రి భూమయ్య తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన మండల అభివృద్ధి అధికారి రవీందర్, మండల పంచాయతీ అధికారి ప్రదీప్, సర్పంచ్ ప్రేమలత శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గంతో కలిసి వరద నీటిని జెసిబితో తొలగించారు. భారీ వర్షాలకు బండపల్లి గ్రామంలో కల్వర్టుపై నుండి నీళ్లు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే జోగాపూర్, మూడపల్లి, రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో కూడా కల్వర్టుపై నుండి నీళ్ళు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తాళ్లు, ట్రాక్టర్ల సహాయంతో ప్రజలను ఒడ్డుకు చేర్చాచరు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు. భారీ వర్షాలకు మండలంలోని చెరువులు కుంటలు పూర్తిస్థాయిలో నిండాయి. వర్షాలకు పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షాల నేపథ్యంలో జోగాపూర్‌లో ఒక ఇల్లు నేలమట్టమైంది. వర్షాలకు ఇబ్బందులు తలెత్తితే చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని తహసీల్దార్ మజీద్ తెలిపారు.

# క్యాంపస్ ప్లేస్మెంట్‌లో ట్రినిటీ విధ్యార్థులు 50 మంది ఎంపిక



**పెద్దపల్లి, ప్రభాతవార్త** ట్రినిటీ ఇంజనీరింగ్ పెద్దపల్లి విధ్యార్థులు హైదరాబాద్‌లో హైటెక్ సిటీలో జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్‌లో 50 మంది విధ్యార్థులు ఎంపికయినట్లు ట్రినిటి విధ్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో సెంటిలేట్ ఇన్ఫర్మేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ వెబ్ డిజైనింగ్ బహుళజాతి కంపెనీ సుమారుగా 200 మందికి పైగా విధ్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారు. ఆ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్లు 50 మందికి పైగా విధ్యార్థులను సెలెక్ట్ చేసి నియామకపత్రాలు అందజేశారు. ఈ సంధర్భంగా ప్రశాంత్‌రెడ్డి విధ్యార్థులను అభినందించారు. కార్యక్రమం రూపకర్త డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని విధ్యార్థులను ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కార్యచరణ చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సిఈవో ప్రణవ్ తదితరులున్నారు.

# చేనేత ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎల్‌బి నగర్‌లోని పద్మశాలి భవన్‌లో ఆదివారం జరిగిన జాతీయ చేనేత ఐక్యవేదిక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాలోని గుర్రంపల్లి గ్రామానికి చెందిన కోమటిపల్లి సదానందం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, జాతీయ చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు అవ్వారు మల్లిఖార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నగేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- రైతులకు అండగా సీఎం కెసిఆర్ - జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ద్యేయంగా పని చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన యువ రైతు గడ్డం నిరంజన్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. నంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను రాజు చేసేవిదంగా సీఎం కెసిఆర్ ప్రయత్నిస్తుంన్నాడని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో రైతు సంక్షేమ పథకాలను ప్రవశ పెడుతున్నాడని పేర్కొన్నారు. రైతు పెట్టుబడి సహాయం కింద రైతు బందు , రైతు ఏకారణం చేతనైన మృతి చెందితే అకుంటుబానికి రైతు భీమ 5లక్షలు అందజేస్తున్నామన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా 5 లక్షలు అందిస్తున్న ప్రభుత్వం ఒక టిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుక వచ్చి రైతలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దశరత రెడ్డి, సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఎంపిటిసి సురెందర్ రెడ్డి, రైతు బందు సమితి సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, నాయకులు రమణా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణ, గంగాధర్, సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, గాదె శ్రీనివాస్, అనంతారం ఉప సర్పంచ్ మహేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





# సిఎం కెసిఆర్ పాలనను దేశ ప్రజలు కోరుకుంటున్నారు

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణలో అమలువుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు దేశ ప్రజలందరికీ అందాలంటే సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దేశ ప్రజలంతా సిఎం కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రామగుండం ఎమ్మెల్యే, జిల్లా తెరాసా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎల్బినగర్‌కు చెందిన సుమారు 200 మంది మహిళలు, 50 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మిషన్ భగీరథ, ఆరోగ్య లక్ష్మి, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు, రైతులకు 24గంటల ఉచిత కరెంట్, పెట్టుబడి సాయంగా రైతు బంధు, రైతు బీమా, ఆసరా, దివ్యాంగ, ఒంటరి మహిళలకు పెన్షన్లు తదితర పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సిఎం కెసిఆర్ ప్రధాని అయితేనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు దేశంలోని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి అందుతాయని ఆవిస్తున్న రైతులు, దళితులు, సబ్బండ వర్గాల ప్రజలు సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాలని, ప్రధాని కావాలని, దేశ్ కి నేత





కెసిఆర్ అంటూ అందరూ ముక్తకంఠంతో నినాదించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టిబిజికెఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు రాకం లత వేణు, పాముకుంట్ల భాస్కర్, నాయకులు బొడ్డు రవీందర్, జెవి రాజు, పర్లపల్లి రవి, జాహిద్ పాషా, కలువల సంజీవ్, మీర్ ఫయాజ్ అలీ, నీరటి శ్రీనివాస్, కర్రి ఒదెలు, రవి, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

**సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే..:** ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన 1.44లక్షల రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చందర్ అందించారు. రామగుండం నియోజక వర్గంలో దాదాపు 5 వేల మందికి 10 కోట్ల రూపాయల వరకు సిఎం సహాయ నిధి అందించామని తెలిపారు.

**ఆరోగ్య తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యం...:** ఆరోగ్య తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్‌లో మన కోసం మనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. మున్సిపల్ కమీషనర్ సుమాన్ రావు, కార్పొరేటర్ ఎన్వి.రమణారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యవసర సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

- వేములవాడ ప్రెస్‌క్లబ్ హెచ్143 అత్యవసర సమావేశం



**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్143 అనుబంధ వేములవాడ ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశం ఆదివారం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బిజిగిరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో ప్రెస్‌క్లబ్‌లో తలెత్తిన కొన్ని అంశాలపై సమావేశంలో సభ్యులతో చర్చించారు. యూనియన్ నిబంధనలకు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించి ఏకపక్ష నిర్ణఆలు తీసుకున్న కొంతమంది సభ్యులపై సస్పెండ్ వేటు వేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ఆదేశాలను బేఖాతరు చేయడాన్ని యూనియన్ తీవ్రంగా పరిగణించిందని వారు వ్యాఖ్యానించారు. సస్పెండ్‌కు గురైన సభ్యులు రాతపూర్వకంగా వివరణ సమర్పించాలని, వాటిని రాష్ట్ర కమిటీ పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. వేములవాడ ప్రెస్‌క్లబ్ హెచ్143 అధ్యక్షునిగా సయ్యద్ లాయక్ పాషా కొనసాగుతారన్నారు. త్వరలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వేములవాడ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించి కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లాయక్ పాషాతో పాటు ఉపాధ్యక్షులు రేగుల రాము కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రూపులాటలో సింగరేణి కార్మిక సంఘాలు

మొదటి పేజీ తరువాయి

దానికి నిదర్శనమే ఆర్జీ3 ఏరియాలో నెలకొన్న ఆయా సమస్యలని కార్మికులు నివసించే కాలనీల్లో నిత్యం పందుల సంచారంతో పాటు కాలనీల్లోని క్వాటర్ల మధ్యలో భారీ మొసలి చెట్లుతో పొంచి ఉన్న ప్రమాదం, కార్మికులకు అందని ద్రాక్షగా ఏళ్ళుగా మిషన్ భగీరథ నీరని, అలాగే గోదావరి నుంచి నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పాడటమని, అప్పుడప్పుడు చుట్టపు చూపువలే మురుగు నీరు సరఫరా, అలాగే ఎస్టి2 క్వాటర్లపై వాటర్ ట్యాంకుల నిర్మాణం లేకా, సొంతంగా కార్మికులే ఏర్పాటు చేసుకోవడం, శిథిలవ్యస్థలో శ్రీలంక క్వాటర్లు, ఆ క్వాటర్ల లైన్లలో శిథిల వ్యస్థలోని చేతి పంపుల దృశ్యాలు, శ్రీలంక క్వాటర్ల పరిధిలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ పార్క్ ఏర్పాట్లు చేస్తామన్నా హామీ అట్టాకెక్కింది, సెంటీనరీకాలనీ అంగడి బజారు నుంచి జేఎన్‌టీయూ కళాశాల కోల్ కారిడాల్ రోడ్డు వరకు, అదే విధంగా జీయం కార్యలయంకు వెళ్ళే రోడ్డులపై ఇంకుడు గుంతల వలే ఏర్పాడ్డా గుంతలతో కార్మికుల నరక ప్రయాణా సమస్యలు, మంథని పెద్దపల్లి ప్రధాన రోడ్డుకు ఇరువైపులా భారీ మొసలి వృక్షాలతో వివిధ పనులపై నడుచుకుంటూ వెళ్ళే కార్మికులు, వారి కుటుంబాల సభ్యుల రక్షణలు, అలాగే వారసంతలో కొరవడిన వ్యాపార సమూదాయాల వసతులు, ప్రధానంగా నిత్యం కార్మికులు వారి కుటుంబాల సభ్యులు నిత్యం వారి ఆరోగ్యా రక్షణలో భాగంగా రాణి రుద్రమదేవి క్రీడా ప్రాగణంలోని వాకింగ్, రన్నింగ్ ట్రాక్‌పై చిన్నచిన్న వర్షంకే ట్రాక్ బురదతో పాటు గుంతలు, ఎదో అలా సరదాగా కాసేపు సాయంకాలం వేళలో కాస్తా ఉల్లాసం కొరకు వాకింగ్‌కు, కాలక్షేపానికి వచ్చే వారికి కల్పించాల్సి ముఖ్య సౌకర్యం బాత్‌రూంలు, ప్రస్తుతం ఉన్నవి కంపుతో దుర్గరంగా అవి దర్శనమివ్వడంతో, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాగణంలోని రాణి రుద్రమదేవి విగ్రహం ప్రదేశంలో అద్వానంగా డ్రైనేజీ వ్యవస్థ, సింగరేణిలోని క్రీడాకారులు నిత్యం ప్రాక్టిస్ చేయ్యడానికి అతిగతి లేని లాంగ్‌టేన్నిస్ కోర్టు, అసంపూర్తిగా బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం, దీంతో పాటు ప్రధాన గేట్ నుంచి క్రీడా మైదానంకు వెళ్లాలంటే బురదలోంచి వెళ్ళాల్సిన దృస్థితి నెలకొనడంతో పాటు గ్రంథాలయంలో సౌకల వసతుల కల్పనతో పాటు, ఆయా గనులపై ఉన్న క్యాటీన్ల నిర్వహణలో న్యాణత లోపం నెలకొందని, అదే విధంగా పలువురు కార్మికులు పని ఒత్తిడితో పాటు తలనొప్పి, మనస్సు ప్రశాంతతకు తాగే చాయిలో కూడా వేడి నీటిని తలపిస్తుందని, అదే విధంగా స్థానిక డిస్పెన్సరీలో ల్యాబ్ టేక్నిషన్లు, వివిధ రక్త నమూనాల పరీక్షాల నిర్ధారణ పరికరాల కొరత, వివిధ సమస్యలని కార్మిక వర్గం నుంచి తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నప్పటికీ ఆర్జీ3 ఏరియాలో ఉన్న గుర్తింపు సంఘంకు అదే విధంగా ఏరియాలోని ఉన్న వివిధ కార్మిక సంఘాల నాయకులకు చేరాడం లేదా.? లేకా చేరినప్పుటికీ యాజమాన్యంను ప్రశ్నించే సత్తా లేదా.? ప్రశ్నింస్తే తెల్లవారు డ్యూటీలో సెక్షన్లతో పాటు విధుల్లో ఉత్తిడికి గురి చేస్తారా.? లేకుంటే ప్రతిపక్షంలోని కార్మిక సంఘాల నాయకులు విధుల్లోంచి బయటకు తిరిగేందుకు అనుమతివ్వరని భయపడుతున్నారా.? అనే అనేక అనుమానాలను కార్మికుల్లోంచి గుసగుసల ప్రశ్నలు రూపంలో పలువురు కార్మికుల్లోంచే కాదు, కార్మిక కుటుంబాల సభ్యుల్లోంచి, కార్మిక రాజకీయా విశ్లేషకుల్లోంచి వెలువడుతున్నాయి. కార్మిక ఎన్నికల సమయంలో మా సంఘం అవి చేశాం, ఇవి చేశాం, అని డప్పుకొంటువడమే తప్పా వారు చేసింది ఏంటో పై సమస్యలే నిదర్శనమని, సింగరేణిలో నెలకొన్న కార్మిక సమస్యలను పలు కార్మిక సంఘాలు గాలికొదిలేస్తున్నారని గుసగులు వినపింస్తున్నాయి.

**గ్రూపులాటలో గుర్తింపు సంఘం కార్మిక సమస్యలు దేవుడెరుగు:** ఏరియాలో నెలకొంటన్న పై కార్మిక సమస్యలైతే అవైతే ఇక గుర్తింపు సంఘంలోని నాయకుల మధ్య కొనిని నెలల క్రితం మాజీ ఉపాధ్యక్షులు నాగెల్లికి, ప్రస్తుత ఉపాధ్యక్షులు గౌతంల మధ్య తలేత్తిన మనస్పర్థలతో ఎడా పెడా మోహాలతో వివిధ కార్యక్రమాలతో పాటు కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనికి నిదర్శనమే ఎవరికి వారే యమున తీరు అన్న చద్దంగా రెండు గ్రూపుల నాయకులు తీరు కనపడుతుంది. గతంలో కాలనీల్లో నెలకొన్న సమస్యలపై, అదే విధంగా ఇటీవలే నూతన జీయంను సన్మాన కార్యక్రమంలో ఆయనను ఏరియాలోని వివిధ కార్మికులతో భారీ సంఖ్యాతో కలసి శుభాకాంక్షలను తెలిపిన మాజీ ఉపాధ్యక్షుల దృశ్యంతో తెల్లతేటమైంది. అంతే కాదు ఇక ఇటీవలే వారం రోజుల ముందు రామగిరి గెస్టుహౌసులో బదిలీపై వెళ్ళిన జీయంకు సన్మాన కార్యక్రమంను ప్రస్తుత ఉపాధ్యక్షులు చేప్పట్టగా అందులో పాల్గోడంకు వచ్చిన ఆ సంఘంలోని పలువురు కార్మికా, నాయకులను ఆ కార్యక్రమంలో పాల్గోన కుండా వెళ్లగొట్టడంతో పక్ష పాతంగా వ్యవహరించడం సరికాదని, ఒకరి మధ్య ఒకరికి మాటల యుద్ధం మొదలైంది. దీంతో వారి మధ్య అదే కార్యక్రమంలో గ్రూపుల మధ్య లొల్లి తారాస్థాయికి చేరింది. కాగా ఈ సంఘటన జరిగి వారం గడుస్తున్న గుర్తింపు సంఘంలోని గ్రూపుల లొల్లిపై నాయకుత్వం దృష్టి పెట్టలేదని, ఇక ఏరియాలోని కార్మిక సమస్యలు దేవుడెరుగని వివిధ కార్మిక సంఘాల్లోని నాయకుల్లోంచి, అదే విధంగా కార్మికుల్లోంచి గుసగుసలు వినిపింస్తున్నాయి.

**ఏకపక్షా నిర్ణయాలతో ఐఎన్‌టీయూసీ సంఘం వినతులతోనే కాలం వెళ్లదీత.?:** ఇక ట్రేడ్ యూనియన్ అయ్యినా ఐఎన్‌టీయూసీ నాయకత్వం లోపంతో, పాటు ఏకపక్షా నిర్ణయాలు ఇటీవలే నూతన జీయంను కలిసి పోరాటం చేస్తున్నామని గల్లా ఎగిరేసి చెప్పుకోవడంకు సమస్యలను తెల్లపేపరుపై పెట్టి విన్నపంతో ఏక పక్షంగా కొందరు నాయకులతోనే కలవడం ఆ సంఘంలోని నాయకుల్లోంచి ఏకపక్షా నిర్ణయంమని వెలువడటంతో పాటు, ఆయా కార్యక్రమాల్లో సీనియర్ నాయకులకు ప్రాధాన్యతా ఇవ్వక పోవడం జరుగుతుందని, దానికి నిదర్శనమే గతంలో ఓసిపి2 ఫిట్ సెక్రటరీని తొలగించే క్రమంలో సంఘం రక్తంతో నిండి ఉన్న ఆ ఫిట్ సెక్రటరీ పదవికి తగ్గా గౌరవంగా ఇవ్వకుండ పక్కాన పెట్టడంమని, ఇది జరిగి నెలలు గడుస్తున్నా, గౌరవ పదవి లేదు. అయ్యితే కొద్ది రోజుల్లో నాయకత్వం మార్పు అని ఇటీవలే సెక్రటరీ జనరల్ పేర్కొడం జరిగింది. అలా జరిగితే ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న పలువురు నాయకులకు గౌరవ పదవి అంతే మరీ, అదే విదంగా ఓసిపి2 నూతన ఫిట్ కమీటీ వలే ఏరియాలో ఉన్న గనుల్లో గత కొన్ని నెలలుగా నూతన కమీటిలు కాలమేరుగని, ఆ సంఘంలోని నాయకుల్లోంచి గుసగుసలు వినిపించడం జరుగుతుంది. ఇక సంఘం కార్యలయంలో వివిధ వ్యాపారాలకు కీరాయిలకివ్వడంతో పాటు కార్యలయంకు నిత్యం తాళంతో నాయకులు, సంఘంలోని కార్మికులు లేకుండా కార్యలయంలో నిత్యం వెలవెల బోతుంది. కేవలం ఏరియాలోని నాయకుత్వం కార్మిక సమస్యలపై మేము పోరాడుతున్నాం అనే బ్రమతో ఆయా సమస్యలను వితిపత్రాల సమర్పణతో కాలం వెల్లాదీస్తున్నారని, ఇప్పటికైనా పై నాయకుత్వం ప్రత్యేక దృష్టిన పెట్టి మార్పులు చేర్పులు చేసి కార్మికుల సమస్యలపై ప్రత్యేక్షంగా పోరాటాలు చేయ్యకుంటే రాబోయ్యే రోజుల్లో ఆర్జీ3 ఏరియాలో ఐఎన్‌టీయూసీ ప్రతిపక్ష కార్మిక సంఘమేనని కార్మిక విశ్లేషకుల్లోంచి, సంఘంలోని నాయకులోంచి నాయకత్వంపై గుసగుసలు వినిపిస్తుంన్నాయి.!

**ఉన్నత నాయకుల నిర్ణయాలతో ఏఐటీయూసీ సైలెంట్..:** సింగరేణి సంస్థలో ఉన్న ఎర్ర జెండా యూనియన్ ప్రత్యేక్షంగా కార్మికుల సమస్యలను పరిష్కారం జరిగే విధంగా తన పోరాటంలో వెను చూపకుండా తనదైనా శైలిలో ప్రత్యేక ముద్రను చాటుకొని కార్మిక వర్గంలో ప్రత్యేక చోటును పదిలం చేసుకుంది ఏఐటీయూసీ. అయ్యితే ఇటీవలే కొన్ని రాజకీయా పరిస్థితులతో పాటు ఉన్నత నాయకుల నిర్ణయాలతో ఏఐటీయూసీ ఆర్జీ3 ఏరియాలోని నాయకులు ఏరియాలోని కార్మికుల సమస్యలపై శ్రద్ద వహిస్తున్నప్పటికి పూర్తి స్థాయిలో సమస్యలపై పోరాటం చెయ్యడంలో ఎర్ర జెండా ఏఐటీయూసీలోని పై నాయకత్వం (ఉన్నత నాయకుల) నిర్ణయాలతో కొద్ది రోజులుగా సైలెంట్ అయ్యారు. ఎందుకో ఏంటో అని వెలువడే పలు ప్రశ్నలకు కొద్ది కాలం వేచి చూడాలి.

**కార్మిక సమస్యల పరిష్కరమే మార్గమే లక్ష్యంగా బిఎంఎస్ నాయకత్వం పరుగులు..:** సింగరేణిలో గత కార్మిక సంఘం ఎన్నికల వరకు అతిగతిలేని,కార్మికుల్లో తన రూపం కూడా లేని బిఎంఎస్ సింగరేణిలోని కార్మిక సమస్యల పరిష్కారంలో పరుగులు పెడుతుంది. వివరాల్లోకి వేళ్ళితే గత రెండు సంవత్సరం క్రితం టిబిజికెఎస్ నుంచి బిఎంఎస్‌లో చేరిన యాదగిరి సత్తయ్య సంఘంను కార్మికుల్లో బలోపితం చేసే విధంగా కృషి చేయడమే కాకుండా సంఘంలో కీలకంగా పని చేస్తూ తనదైన శైలిలో యూనియన్‌లో కీలక ముద్రను వేసుకున్నారు. అనతరం జరిగిన పరిణామాలతో బిఎంఎస్ అధ్యక్షులుగా యాదిగిరి నియమకమై సంఘంలోని నాయకుల్లో ధైర్యంతో పాటు కార్మికుల్లోకి బిఎంఎస్ (సింగరేణి కోల్ మైన్ కార్మిక సంఘ్)ను తీసుకెళ్లడంలో ప్రత్యేక భూమికను పోషించారు. అంతే కాకుండా ఆర్జీ3లో వివిధ ఏరియాల్లో నూతన కమీటిల ఏర్పాటు, ఆర్జీ3లో అసంపూర్తి కార్యలయం పూర్తి నిర్మాణంతో పాటు ఆర్జీ3 ఏరియాలో ఉన్న ఆయా గనుల్లో వరుస క్రమంలో మీటిగుంలు పెట్టి కార్మిక సమస్యలను తెలుసుకుంటూ ఆయా సమస్యల పరిష్కరంకు, ప్రత్యేక చొరవను తీసుకుంటున్నారు. అంతే కాకుండా పర్మినేంట్ కార్మికుల, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను సమ్యరస్యంగా పరిష్కారం చేయ్యకుంటే పోరాటాలు సైతం చేయ్యడంకు కేంద్ర నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చాప కింద నీరులా ఉద్యమంకు ప్రణళికలు రచిస్తున్నారు. దాంతో పాటు వచ్చే కార్మిక సంఘంలో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తు బిఎంఎస్ అధ్యక్షులు యాదిగిరి సత్తయ్య పరుగులు పెడుతున్నారు.

# ఆ గ్రామాల్లో మానేరు పొంగితే మనిషి మరణించినా కష్టమేనా...?

**- వాగొస్తే వరదలోనే శవాన్ని దహనం చేయాలా...**

**- లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠ దామాలు అలంకార ప్రాయాలేనా...?**

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త :</u>
మండలంలోని ఆవునూరు, తుర్కపల్లె గ్రామాలకు చెందిన వైకుంఠధామాలను ఎగువ మానేరు వాగు పరివాహక ప్రాంతంలో కట్టారు. అదే ఆ గ్రామాల వారికి శాపంగా మారిందా...? ఇరు గ్రామాలకు వైకుంఠధామాలకు స్థలం లేక అక్కడ కట్టాల్సి వచ్చిందా లేదా పూర్వం నుండి ఆ ప్రాంతంలో దహన సంస్కారాలు చేస్తున్నారు కాబట్టి అక్కడే నిర్మించారా...? ఇది అధికారుల అలసత్వమో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమో కానీ ఇప్పుడది ప్రజలకు శాపంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాల్లో ఎవరు మరణించినా కనీసం ఆరడుగుల జాగ కావాలని వానొచ్చినా వరదొచ్చినా దహన సంస్కారాలు చేయడానికి ఇబ్బందులు పడకూడదని ప్రజాధనం లక్షలు వెచ్చించి కట్టించిన వైకుంఠధామాలు మానేరు ఉప్పొంగి వాగు ప్రవహిస్తే వైకుంఠ దామాల దగ్గరకు వెళ్ళడానికి కూడా వీలులేని పరిస్థితిలో నిర్మించారు. ఈ విషయంలో ఇబ్బందిపడుతున్న ఇరు గ్రామాల ప్రజలు, ముందు చూపు లేకుండా భవిష్యత్ ఆలోచన చేయకుండా అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకున్న నిర్ణయం వల్ల వాగు పొంగి పారినప్పుడల్లా ఇబ్బందులు తప్పవని వాపోతున్నారు. గమనించాల్సిన విషయమేమిటంటే వైకుంఠ దామాల పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా మానేరు వాగు వచ్చినా మరణించిన వారి దహణ సంస్కారాలు చేయడానికి ఇబ్బందులు కలుగకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే.



## ఒగ్గు కళాకారులను సన్మానించిన మండేపల్లి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు

<u>తంగళపల్లి, ప్రభాతవార్త :</u>
భారత ప్రభుత్వం సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో 75 ఏళ్ల స్వతంత్ర ఉత్సవాలను పురస్కరించుకుని ఆజాదికా అమృత్ మహోత్సవాన్ని రంగ్ స్వాధీన పేరుతో జానపద కళారూపాలు ఢిల్లీలో నిర్వహించిన నేపథ్యంలో మండేపల్లి గ్రామ ఒగ్గు, బీర్ల సంక్షేమ సంఘం కళాకారులను గ్రామస్తులు వారి సంఘ భవనంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణప శివజ్యోతి మాట్లాడుతూ మన గ్రామం నుండి ఢిల్లీ వెళ్లి రాంజి గోండు జీవిత కథను చరిత్ర రూపంలో వినిపించి మండేపల్లి గ్రామాన్ని దేశవ్యాప్తంగా నిలపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఒగ్గు కళాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు అధ్యక్షుడు గాజర్ల బుగ్గయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు దేవయ్య, సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గణప మదన్‌రెడ్డి, అమరగొండ ప్రశాంత్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పట్టణ సిఐ వెంకటేష్**

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>
గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శిథిలావస్థలో, పాత మట్టిగోడలు ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని ఏ క్షణమైనా కూలే అవకాశమున్నందున వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలకు ఎలక్ట్రిక్ షాక్ వచ్చే అవకాశం ఉన్నందున వాటిని తాకరాదన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే సమయంలో విద్యుత్ స్తంభాలు, మీటర్లు స్టార్టర్లను తాకరాదన్నారు. వాగులు, కాలువలు వరద ప్రవాహంతో ఉన్నందున వాటిని దాటేందుకు ప్రయత్నించరాదన్నారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. తీవ్ర వర్ష ప్రభావం ఉన్నందున పిల్లలు బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. నీటిలో ఆడేందుకు సరదాగా వెళ్లి ప్రమాదాల బారినపడే అవకాశం ఉన్నందున పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటితో నిండి ఉన్న చెరువులు, కుంటల వద్దకు చూసేందుకు వెళ్లరాదని, అందులో ఆటలాడరాదన్నారు. వర్షం నీటితో తడిసి ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా అత్యవసరం అయితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్‌లో అధికారులకు సమాచారం అందించాలన్నారు.



## అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

**- భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>
వేములవాడ మున్సిపల్ పరిధిలోని అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వేములవాడ మున్సిపల్ పరిధిలో నీట మునిగిన ప్రాంతాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వేములవాడ నియోజకవర్గ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా శాశ్వత పరిష్కారం చూపకుండా వర్షాల మూలంగా ఇబ్బందులు తలెత్తినప్పుడు కంటితుడుపు చర్యగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆరోపించారు. గత సంవత్సరం కూడా ఇదే నెలలో ఈ రకమైన పరిస్థితులు ఎదురైన తర్వాత కూడా ప్రభుత్వం సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో ఆక్రమణలు విచ్చలవిడిగా జరుగుతున్నా వాటిని నిరోధించడంలో మున్సిపల్ యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని, శాశ్వత ప్రాతిపదికన కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకోవాలని, నష్టపోయిన వ్యక్తులకు వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు.



## భారీ వర్షాల నేపథ్యంలో విస్తృతంగా పర్యటించిన ఆర్ఐ నమిలికొండ శ్యామ్

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త :</u>
భారీ వర్షాల నేపథ్యంలో పై అధికారుల సూచనల మేరకు మండలంలో



విస్తృతంగా పర్యటించిన ఆర్ఐ నమిలికొండ శ్యామ్ పలు గ్రామాల్లోని చెరువులు కుంటలను సందర్శించి వరద ఉధృతిలో ప్రమాదపుటంచున నిలబడి చేపలు పడుతున్న ముగ్గురు యువకులను హెచ్చరించారు. మండల ప్రజలు వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు స్వీయ నియంత్రణ పాటించాలని, వాగులు, చెరువులు, కుంటల వద్దకు ఎవరు వెళ్లవద్దని అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్ కార్యాలయంలోని హెల్ప్‌లైన్ నెంబర్ 9398684240కు ఫోన్ చేయాలని సూచించారు.

## భారీ వర్షానికి కూలిన చెట్టు

<u>తంగళపల్లి, ప్రభాతవార్త :</u>




గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని టెక్స్‌టైల్ పార్కు ప్రధాన ద్వారం ముందు చెట్టు కూలిపోయింది. భారీ వర్షాల కారణంగా మండలంలో ఎక్కడైనా వాగులు, చెరువులు నిండిపోయిన పరిసర ప్రాంతాలకు ప్రజలు ఎవరూ కూడ వెళ్ళకూడదని అధికారులు ఆదివారం మండల ప్రజలను హెచ్చరించారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే స్థానిక మండల అధికారులను సంప్రదించాలని కోరారు.

## రైతులు పంట పొలాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి

**- ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి**

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>
భారీ వర్షాల నేపథ్యంలో రైతులు పంటల పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి సూచించారు. నిన్నటి రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా వాగులు, కల్వర్టులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయని, రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



# కుండపోత వానలతో జనజీవనం అతలాకుతలం

**మల్యాల, ప్రభాత వార్త:**

వరుసగా మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మల్యాల మండలంలో చెరువులు పొంగి పోర్లుతున్నాయి. చెరువు లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. దీంతో సమీప పంట పొలాలు నీట మునిగిపోయాయి. వరద నీరు రోడ్ల పైకి చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అంతేకాకుండా పలు చెరువులు నిండి అలుగు పారుతుండగా ఒర్రెల నుండి వరద నీరు భారీగా ప్రవహిస్తుంది. దీని వల్ల మల్యాల నుండి బైపాస్ రోడ్డు ద్వారా పెగడపల్లి వెళ్ళేదారిలో కల్వర్టు పై భారీగా వరద నీరు చేరింది. స్థానిక పోచమ్మ ఆలయం సమీపంలో భారీగా వరద నీరు చేరడంతో ఈ మార్గంలో వార్డు ప్రజలకు రాకపోకలు స్తంభించిపోయాయి. దీనివల్ల పెగడపల్లి వైపు వెళ్లే వాహనదారులు బ్లాక్ సమీపంలోని బైపాస్ రోడ్డు ద్వారా వెళ్తున్నారు. కాగా బస్టాండ్ నుండి వెళ్ళే రోడ్డు కూడా ఇప్పటికే వరదల కారణంగా గండి కొట్టడం మూలంగా ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేశారు. భీమన్న చెరువుతో పాటు బిసి హాస్టల్ గుట్ట బోరు నుండి కూడా వరద నీరు గ్రామంలోకి ప్రవేశిస్తుంది. విరామం లేకుండా కురుస్తున్న వానలతో పాటు పిడుగు పడి మానాల గ్రామంలో వాటర్ సప్లై స్కీం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. మల్యాల చెరువు అలుగు పారుతుండగా స్థానిక జగ్గని ఒర్రె కూడా సిసి రోడ్డుకు సమానంగా వరద నీరు వెళ్లడం ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతాల వాసులతో పాటు వరద లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ పంచాయితీ అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలలో రోడ్లు బురదమయమైన రాకపోకలకు ఏర్పడుతుంది. నూకపల్లి, రామన్నపేట, గుడిపేట రోడ్లు వర్షం దాటికి దెబ్బతిన్నాయి. మల్యాల నుండి సర్వాపూర్ వెళ్ళేదారిలో కల్వర్టు వర్షం దాటికి గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ దారిన వెళ్లే రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. కాగా వర్షాలు మరో మూడు రోజులు ఉంటాయన్న సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలని సర్పంచులు, ప్రజలకు విజ్ఞప్తి చేసి అప్రమత్తం చేస్తున్నారు.

**-- ప్రమాద స్థాయికి బలవంతపూర్ రేగుల చెరువు....**

కాగా ఆదివారం బల్వంతపూర్ చెరువు నిండి స్వల్పంగా గండి పడి ప్రమాదకర స్థితికి చేరగా స్థానిక సర్పంచ్ పోలీసులకు సమాచారం





అందించారు. ఈ మేరకు మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌తో పాటు ఇరిగేషన్ అధికారులు చెరువు పరిస్థితిని పరిశీలించి గ్రామంలోకి, పంట పొలాల్లోకి నీరు ప్రవేశించకుండా జెసిబి ద్వారా తాత్కాలికంగా బండ రాళ్ళతో మరమ్మత్తు జరిపించారు. నీటి ఉధృతి ఎక్కువ అయినప్పటికి అడ్డుకోకుండా గ్రామస్థులు సహకరించాలని ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు.

## అల్ఫోర్స్ ఇ - టెక్నోలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

స్థానిక కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్‌లో ఆదివారం గ్రాండ్ పేరెంట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో ప్రేమ, అప్యాయత చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, ఉత్తమ జీవితం గడపడానికై ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అనురాగాన్ని అత్యుత్తమంగా పంచాలని, కుటుంబ పోషణకై ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని సూచించారు. విద్యార్ధులకు అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల విశిష్టతను తెలియచేయడానికై ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉత్సాహంగా వివిధ రకాల సాంప్రదాయ క్రీడలైన కైలాసం,






పచ్చీస్, క్యారమ్స్, చెస్ ప్రత్యేకంగా వారు పాడిన పలు పాత చిత్రాల గేతాలు అలరించాయి. ఉత్తమంగా ప్రదర్శన కనబర్చిన అమ్మమ్మలకు, నానమ్మలకు తాతయ్యలకు వి. నరేందర్ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

దీన్ దయాల్ స్పర్శ్ యోజన 2022 పథకం పోటి పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తామని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్‌కరికాల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆరవ తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్ధులకు గాను ప్రతి తరగతికి 10 మంది విద్యార్ధులకు స్కాలర్ షిప్ ఇవ్వాలని అనే ఉద్దేశ్యంతో ఈ పోటి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా జమ్మికుంటలోని స్థానిక కాకతీయ హైస్కూల్ నందు ఈ పోటీ పరీక్ష నిర్వహించడం జరిగిందని, మొత్తంగా పెద్దపల్లి డివిజన్‌లో 650 మంది విద్యార్ధులు పరీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్ సంవత్సరానికి గాను రూ. 6వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పోస్ట్ మాస్టర్ వేముల నరేష్, రాజ్‌కుమార్, ప్రవీణ్, శ్రవణ్, అనిల్, మహేందర్, విద్యాసాగర్, రాజు, హరీష్, ఖాజా మొయినుద్దీన్, సుమన్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పాడి ఆధ్వర్యంలో బిజెపి నుండి టిఆర్ఎస్‌లో చేరిక

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిజెపి నేతలు ఆదివారం మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ నాయకత్వంలో టిఆర్ ఎస్‌లో చేరేందుకు హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి తరలివెళ్ళగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ ఎస్‌లో చేరినందున వారి గ్రామాభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బిజెపి గ్రామ అధ్యక్షులు గోపు వెంకట్ రెడ్డి, ముఖ్య నాయకులు మ్యాకల రవీందర్ రెడ్డి, వంగల సమ్మిరెడ్డి, కల్వల కొండాల్ రెడ్డి, లింగాల ప్రపంచ రెడ్డి, దీలిప్ రెడ్డి, వీరారెడ్డితో పాటు తదితరులు టిఆర్ఎస్‌లో చేరారు.



## ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలో భారీ వర్షాలకు కురుస్తున్నందున ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. అదివారం కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. పాత ఇండ్లు, గుడిసేలు, శిథలవస్థ నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మానేరు నది తీరా పరిసరా ప్రాంతలలో పెద్దలు, పిల్లలు నది, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. 9100069040 కాల్ చేయగలరని కమిషనర్ సమ్మయ్య తెలిపారు. భారి వర్షాలు కురుస్తున్నందున సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. వాతవరణ శాఖ రెండు రోజులు పరిస్థితి ఉంటుందని హెచ్చరికలు జారి చేసిందన్నారు. నిమజ్జన ప్రాంతానికి వెళ్ళవద్దోని సూచించారు.

## జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎంపి బండి సంజయ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

జిల్లాలో భారి వర్షాలు కురుస్తుందన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి అదివారం ఎంపి బండి సంజయ్ ఫోన్ చేసి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతలలోని ప్రజలను సురక్షిత ప్రాంతలను తరలించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా జరిగిన పంట నష్టం, ప్రాణ నష్ట వివరాలను తెలసుకున్నారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్న వారికి చేస్తున్న సహాయ చర్యలు అడిగి తెలుసుకున్నారు.

## కన్న ఊరు ప్రేమతో బస్ షెల్టర్ నిర్మాణం

**పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న రాఘవరెడ్డి**

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నర్సింహునిపేట గ్రామానికి చెందిన గంగాడి రాఘవరెడ్డి చొప్పదండి మండలంలో విద్యుత్ లైన్ ఇన్స్‌పెక్టర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. తాను పుట్టిన ఊరుకు ఏదో ఒకటి చేయాలని ఆలోచనతో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి మానవత దృక్పతంతో తన స్వంత డబ్బులు రూ. 60 వేయిలు వెచ్చించి బస్ షెల్టర్ నిర్మాణం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. బస్ షెల్టర్ నిర్మాణం అయి వినియోగంలోకి వచ్చిన సందర్బంగా ఆదివారం గంగాడి రాఘవరెడ్డిని గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి, పెగడపల్లి విద్యుత్ ఎఈ శ్రీనివాస్, ఉప సర్పంచ్ సంది చంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు లింగయ్య, సంజీవ్ రెడ్డి, చంద్రయ్య, శాంత పోచయ్య, ఎల్లయ్య, స్వామి, రాజ నర్సయ్య, గంగారాం, పోచయ్య, కొండయ్య, అంజయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# అడుగుకో గుంత.. ప్రయాణానికి చింత..

* అస్తవ్యస్తంగా మారిన గ్రామీణ రహదారులు * వర్షం పడితే నడిచే పరిస్థితి లేదు..



ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండలంలోని బట్టిసావర్గమ -కజ్జర్ల మధ్యలో ఉన్న రహదారి అస్తవ్యస్తంగా మారింది. అడుగుకో గుంత పడి ప్రమాదకరంగా ఉన్నాయి. అటుగా వెళ్లాల్లంటే గ్రామస్తులు ఇబ్బందులుపడుతున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వర్షం వచ్చినప్పుడు కనీసం నడిచి వెళ్లే పరిస్థితి లేదు. ఈ రహదారితో కజ్జర్ల, దేవాపూర్, పల్లి(కె), పల్లి(బి), భరంపూర్ చర్లపల్లి, ఝరి పూనగూడ దాదాపుగా 10 గ్రామ పంచాయతీలు 15 గ్రామాలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాల్లో ఎక్కువగా గిరిజనులు నివహిస్తారు. గ్రామస్తులు అనారోగ్యం బారినపడితే , అత్యవసరంగా ఆదిలాబాద్‌కు తీసుకెళ్లాలంటే ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే భయం. ఆటోలు, వాహనాలు కూడా సమయానికి ఆస్పత్రికి చేర్పించే అవకాశాలు లేకపోయాయి. అంతేకాకుండా అంబులెన్స్ కూడా కొన్ని చోట్ల అదుపు తప్పే ప్రమాదం నెలకొంది. అక్కడి నుంచి వెళ్లే ప్రజలందరూ దేవాపూర్ ఎక్స్ రోడ్ నుంచి కజ్జర్ల గ్రామస్తులు అయితే 10 కిలో మీటర్లు వెనక్కి వెళ్లి ఆదిలాబాద్‌కు వెళ్లే పరిస్థితు నెలకొంటున్నాయి. కజ్జర్ల గ్రామానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయులు కూడా తిరిగి తిరిగి వచ్చే పరిస్థితి నెలకొంది. ఆ రోడ్డు నుంచి బస్సు వెళ్తే కూడా బస్సులో ఉన్న ప్రజలందరూ ఈ రోడ్డు దాటే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. అప్పుడప్పుడు బురదలో వాహనాలు కూరుకపోయిన ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించిన రహదారికి మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రెండు వరుసల రహదారి నిర్మించాలి

**- మొట్టే కిరణ్‌కుమార్, బోథ్ అధికార ప్రతినిధి**



బట్టిసావర్ గావ్ ం నుంచి కజ్జర్ల గ్రామం వరకు రోడ్డు అస్తవ్యస్తం మారిన సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే ప్రజల బాగోగుల కోసం అధికారులతో మాట్లాడి రోడ్డును తీసుకొచ్చారు. కానీ అది సింగల్ వే కావడంతో మళ్లీ ఇటువంటి పరిస్థితి త్వరలోనే వస్తుంది. రెండు వరుసల రహదారి వేయిస్తే అన్ని రకాలుగా ప్రజలకు ఇబ్బందులు ఉండకుండా సంతోషంగా ఉంటారు. ఈరోడ్డుపై ఈ ఏరియాలలో ఇటుక బట్టిలు ఉన్నాయి. వాటికి టిప్పర్లతో మొరం తీసుకెళ్తారు. ట్రాక్టర్లు పెద్ద పెద్ద వాహనాలు నడుస్తాయి. కాబట్టి దానికి సింగల్ వే ఉంటే త్వరగానే నాశనమవుతుంది. ఒక లారీ ఒక బస్సు పక్కపక్క నుంచి వెళ్లే విధంగా రోడ్డును సింగల్ వే కాస్త రెండు వరుసల రహదారి చేస్తే గ్రామస్తులు కష్టాలు తీరుతాయి.

## పోడు భూముల సమస్యలపై
# ప్రభుత్వం స్పందించాలి

**★ బీజేపిలో 200 మంది చేరిక**

కెరమెరి,ప్రభాతవార్త

పోడు భూముల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని, వెంటనే భూములకు పరిష్కారం చూపాలని ఎంపీ సోయం బాపురావు అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దసాకడ గ్రామంలో బీజేపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆదివాసి గిరిజనులకు సామాజిక న్యాయం, సమస్యల సాధనకు, ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఆదివాసి పోడుభూముల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిరిజన సమాజాన్ని మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. పోడు భూముల సమస్యను కేంద్ర ప్రభుత్వంపై నెట్టడం మానుకోవాలన్నారు. ఈ సమస్యలపై ఇక్కడనున్న గిరిజన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు. అధికారంలో ఉంటు టీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసి గిరిజనులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. పోడు భూముల విషయంలో అటవీ సిబ్బంది,పోలీసులు ఇబ్బందులకు గురిచేసి కేసులు పెడితే తిరిగి వారిపై మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమస్య బీజేపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. బీజేపి ప్రభుత్వం ఆదివాసి సమాజానికి గుర్తింపు తెచ్చిందని, డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం 1500 కోట్లు కేంద్రం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అనంతరం టీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 200 మంది ఎంపీ సమక్షంలో బీజేపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ఆసిఫాబాద్ నియోజకవర్గ నాయకులు ఆత్మారాంనాయక్, సొల్లు లక్ష్మి, వందన, కెరమెరి నాయకులు సంగం రాజయ్య, వెంకటిగౌడ్, వేణు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ సోయం బాపురావు

## ఆదిలాబాద్ వార్త



కార్యాలయంను ప్రారంభిస్తున్న బీజేపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

## బీజేపి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గుండి రోడ్‌లో నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయంను రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతునన సంక్షేమ పథకాలను ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణకుమారి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్, జిల్లా నాయకుడు మురళీ, ఆత్మారాం నాయక్, కొంగ సత్యనారాయణ, చక్రపాణి, రాధిక, కేసరి ఆంజనేయులు, సొల్లు లక్ష్మి,దిలిప్, సుజిత్,కార్తిక్, తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల
# అపూర్వ సమ్మేళనం

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

పూర్త విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఒడపెల్లి గార్డెన్లఓ 1992-93 సంవత్సరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పదో తరగతికి చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది విద్యార్థులు హాజరయ్యారు. దూర ప్రాంతాల నుండి ఎంతో మంది విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోఏళ్ల తర్వాత అందరూ ఒకే వేదిక వద్ద కలుసుకోవడంతో పాటు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం పాఠశాలలో పాఠాలు బోధించిన గురువులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



1992-93 పూర్వ విద్యార్థుల బృందం

# ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

**- జిల్లా బిజెపి అధ్యక్షురాలు రమాదేవి - బిజెపి ఆధ్వర్యంలో మంత్రి అల్లోల దిష్టిబొమ్మ దగ్ధం**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

భారతదేశ ప్రధాని నరేంద్రమోడీపై రాష్ట్రమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసగా బిజెపి ఆధ్వర్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..దేశమంతటా ప్రధాని నరేంద్రమోడి ప్రశంసిస్తుంటే మంత్రి అనుచితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రధాని మోదీ దేశ ప్రజల అభివృద్ధికి పాటుపడుతుంటే మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చెరువులను, గొలుసుకట్టు చెరువులను కబ్జాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్వప్రయోజనాల కోసమే కలెక్టరేట్ భవన సముదాయాన్ని తన గ్రామానికి తీసుకువెళ్లి తనకు సంబంధించిన భూముల రేట్లు అమాంతం పెరిగేలా చేశారని దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో ప్రజలే మంత్రికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మ రాజు, నాయకులు డాక్టర్ మల్లికార్జు న్‌రెడ్డి, అంజుకుమార్‌రెడ్డి, కమల్ నయన్, సాదం అరవింద్, అల్లం భాస్కర్, రామోజు నరేష్, తోట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండలం ఎబడ్‌బిడ్ గ్రామంలో ఉత్తమ అవార్డుగ్రహీతలకు ఆదివారం రోజు ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కండెల కాశీరాంకు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ వెంకగారి భూమయ్యకు, అలాగే బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని ఆర్.భోజవ్వకు స్నేహబృంధం, ఆత్మీయ మిత్రుల ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగా, జర్నలిస్టుగా, విద్యార్థిని ఉన్నత చదువులను చదువుతూ ఎదగాలని, వారు మరెన్నో కీర్తి పథకాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వర్ణలత దత్తాద్రి, ఉప సర్పంచ్ ఉదయ్‌కుమార్, మాజీ సర్పంచ్ నిమ్మ పోతన్న, మేదరి భూమన్న, కండెల సాయినాథ్, గురుప్రసాద్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, యువకులు, నాయకులు, గ్రామప్రజలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**- రాష్ట్ర బీజేపీ కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ మురళీధర్‌గౌడ్**

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రజాగోస-బీజేపి భరోసా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపి కార్యక్రమ నిర్వహణ కో కన్వీనర్ డాక్టర్ మురళీధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు గ్రామాలలో చాలా సమస్యలతో బాధపడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఏద్దేవా చేశారు. గ్రామాలలోని రైతులకు, ప్రజలకు బీజేపి భరోసా ఇస్తున్నామని అన్నారు. ప్రజలకు మనోధైర్యం కలిగే విధంగా పెద్ద ఎత్తున అన్ని గ్రామాలను కలుపుతూ2000కు పైగా బైక్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ వస్తారని వస్తారని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపి అధ్యక్షులు పడకండి రమాదేవి, మాజీ ఎంపి రమేష్ రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమన్న, జిల్లా ఇంచార్జి మ్యాన మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సట్ల అశోక్, పెంబి జడ్పిటిసి జానుబాయ్, జిల్లా ఉపాధ్యాక్షుడు పడాల రాజశేఖర్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు టేకం భీమ్ రావ్, పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, ఖానాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు హరి నాయక్, నాయకులు టేకు ప్రకాష్, తులాల సదాశివ్, ధర్మజి కిష్టయ్య, లక్ష్మన్, గోలి చందు, ఆరేళ్ల రాజలింగం, కొలిపాక రాజశేఖర్, వివిధ మండల ప్రధాన కార్యదర్శులు, మండల ఉపాధ్యాక్షులు, మండల కార్యదర్శులు,శక్తి కేంద్రం ఇంచార్జి, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు వరద ప్రవాహానికి వేల ఎకరాల పంట నష్టం

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలో భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి వేల ఎకరాల పంట నీట మునిగిపోయాయి. పండించిన పంటలు నీట మునిగిపోవడం వలన రైతులు నష్టపోయినారు. గోదావరి పరిసర ప్రాంతాలైన పీచర, ధర్మారం,పార్‌పెల్లి, మునిపెల్లి,చామన్‌పెల్లి,చింతల్ చందా గ్రామాలలో వేల ఎకరాల పంట దెబ్బతిన్నంది. పోయిన సంవత్సరాల క్రితం కూడా వేల ఎకరాల పంట దెబ్బతిందని మరియు ఈ సంవత్సరం అధిక వర్షాల వరద ప్రవాహానికి పంటలు దెబ్బతినడం వలన రైతులు అనేక నష్టాలను చవిచూడాల్సి వచ్చింది.

## స్వచ్ఛత కార్యరకమాలు నిరంతరం చేపట్టాలి

**– ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

ముధోల్,ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముధోల్ మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాుర కళాశాలలో నిర్వహించిన స్వచ్ గురుకుల్ వారోత్సవ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాఆరు. స్వచ్ఛత కార్యక్రమాలు వారం రోజులే కాకుండా నిరంతరం చేపట్టాలని సూచించారు. కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విధిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలీద్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, వైస్ ప్రిన్సిపల్ అ మృతయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన నాగభూణ విద్యార్థులు

ముధోల్,ప్రభాతవార్త

బాసర మండలం కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయం పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం సిరిసిల్లల నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లా యోగాసన క్రీడాపోటీల్లో అండర్10-12 విభాగంలో అవినాష్ 4వ స్థానం అదే విధంగా 16-18 విభాగంలో దిలిప్ రాష్ట్రంలో 3వ స్థానంలో ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను, సహకరించిన యోగా కోచ్‌ను అభినందించారు.






## మండల వాసికి గ్లోబ్ యూత్ లీడర్ అవార్డు

ఖానాపూర్‌రూరల్, ప్రభాతవార్త

స్ఫూర్తి సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఇండిపెండెన్స్, ఇండర్నేషనల్ యూత్ డే సంబరాల్లో భాగంగా 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన అవార్డ్సుల ప్రదానోత్సవంలో మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన సుద్దాల మహిపాల్‌కు స్ఫూర్తి సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో గ్లోబల్ సోషల్ వర్కర్ అవార్డును ప్రధానం చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెగులు యూనివర్సిటి విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల తాను సంతోషంగా ఉన్నానని తాను చేస్తున్న సమాజ సేవకు గుర్తించి అవార్డు ఇచ్చిన సర్వీస్ సొసైటికి ధన్యవాదాలు తెలియజేశారు.

# వాహనంపై భారీ చెట్టు విరిగిపడి ఇద్దరు మృతి

### - మరొకరి పరిస్థితి విషమం

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెట్టు రోడ్ల మీద పడి ప్రయాణికులకు ఇబ్బంది కారణంగా మారాయి. మండలంలోని ఇక్బాల్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపైన వెళ్తున్న టాటా మ్యాజిక్‌పై వర్షానికి ఓ భారీ వృక్షం అకస్మాత్తుగా పడడంతో ఇద్దరు మృతి చెందారని ఎస్ఐ రజనికాంత్ తెలియజేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... జిల్లా రాయికల్ మండలం ఇంటిక్యాల గ్రామంలోని యువకులంతా కలిసి నిర్మల్ జిల్లాలోని కుంటల జలపాతం తిలకించడానికి వెళ్తుండగా ఊహించని ఘటన జరిగింది అని అన్నారు. టాటా మ్యాజిక్ వాహనంలో 13 మంది ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న చెట్టు వారి వాహనంపై అకస్మాత్తుగా పడిపోవడంతో ముందు సీటులో ఉన్న డ్రైవర్ అంతడ్పుల బుచ్చిరాజంనకు తలపై రక్తగాయమై అక్కడికక్కడే చనిపోయాడు. పక్క సీటులో కూర్చున్న వుట్నూరి రవి మరియు పందిరి నిచల్ కూడా రక్త గాయాలతో అదే వాహనములో ఇరుక్కోనగా వారిని బయటకు తీసి చికిత్స నిమిత్తం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే వుట్నూరి రవి చనిపోయినాడు. పందిరి నిచల్ పరిసిన్తఇ విషమంగా ఉండడంతో మెట్‌పల్లి ఆసుపత్రికి తరలించారు. మృతుడు అంతడ్పుల బుచ్చిరాజంనకు మొదటి భార్యకు ఇద్దరు అమ్మాయిలు, రెండవ భార్యకు ఒక కొడుకు కలరు. మరియొక మృతుడు వుట్నూరి రవికు భార్య, ఒక కూతురు మరియు ఒక కొడుకు కలదు. అదే వాహనములో ప్రయాణిస్తున్న వుట్నూరి మనిష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రజనికాంత్ తెలిపారు.





వాహనంపై నుంచి చెట్టును తొలగిస్తున్న పోలీసులు, మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

# ఆసరా పింఛన్ పేదలకు వరం

### - జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్ పథకం వరం లాంటిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని నాగంపేట,వల్లకొండ, రాస్పల్లి, సార్సాల గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ పేదల సంక్షేమానికి అనేక రకాల పథకాలను ప్రవేశడపెతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కృషితోనే దేశంలో ఎక్కడ లేని విధంగా పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయ న్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుండడంతో యావత్ దేశం రాష్ట్రం వైపు చూస్తోందని అన్నారు. సీఎం కేసిఆర్ ప్రజా,రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, తదితర పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతీ కుటుంబానికి అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్నారని తెలిపారు. 57 ఏళ్లు నిండిన వారందరికి పింఛన్ అందిస్తామని చెప్పిన మాటను సీఎం కేసిఆర్ నిలబెట్టుకుంటున్నారని అన్నారు. మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు , వల్లకొండ గ్రామానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు ,రాస్పల్లి గ్రామానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు, సార్సాల గ్రామానికి చెందిన 31 మంది లబ్దిదారులకు మంజూరైన ఆసరా పింఛన్ కార్డులు అందజేశారు. అర్హత ఉండి పింఛన్ రానివారు ఆందోళన చెందాల్సిన పనిలేదని త్వరలోనే వారికి మంజూరు చేసేందుకు కృషిచేస్తామ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఉమామేశ్వర్‌రావు, నాగంపేట సర్పంచ్ పవిత్ర ధన్‌రాజ్, వల్ల కొండ సర్పంచ్ సునీత, రాస్పల్లి సర్పంచ్ పద్మ కిషన్, సార్సాల సర్పంచ్ పుల్ల సత్తమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్ని రామన్న, మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజ్జివాసుదేవ్, టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి బుర్సా వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ బుర్స రంగయ్య, వార్డు సభ్యులు దినేష్, ప్రసాద్, నాయకులు గజ్జి లింగయ్య,టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



రాస్పల్లిలో ఆసరా పింఛన్ కార్డులు అందజేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు





## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





# పరామర్శించిన వార్త బృందం

రెబ్బెన,ప్రభాతవార్త

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వార్త పత్రిక బ్యూరో పరశువరాంను వార్త బృందం పరామర్శించింది. ఆదివారం రెబ్బెన మండల కేంద్రంలోని తన నివాసంలో ఉమ్మడి జిల్లాలోని వార్త పత్రిక విలేకరులు ఆయనను పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలిపారు. ఇటీవల బ్యూరో తమ్ముడు భుక్య ఇందల్ స్వర్గస్థులైన నేపథ్యంలో తన నివాసంలో నిర్వహించిన పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని స్టాపర్‌లు, ఆర్‌సి ఇంచార్జిలు, మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వంతెనను మరమ్మతులు చేపట్టాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త



వర్షాకాలం నేపథ్యంలో వంతెన మరమ్మతులు చేపట్టాలని బీజేపి జిల్లా ఉపాధ్యాక్షుడు ఖాండ్రె విశాల్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మాణిక్ గూడ వద్ద వంతెనపై ప్రమాదకరంగా మారిన వంతెనను మర్మమతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వంతెనపై గుంతలు ఏర్పడడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వంతెనకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ

జైనూర్,ప్రభాతవార్త

రోజు రోజుకు సైబర్ నేరాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జైలు సీఐ రామకృష్ణ, ఎస్ఐ మధుకర్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని శివనూర్,గొండుగూడ గ్రామంలో సందర్శించి ప్రజలతో అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామాలోలన కొత్తవారు వస్తే సమాచారం ఇవ్వాలని, గ్రామాల్లో మావోయిస్టులు సందర్శిస్తున్నట్లు వస్తున్న సమాచారాలు ఉన్నాయని అలాంటి వారు వచ్చిన సహకరించవద్దని సమాచారం ఇవ్వాలని కోరారు. వారికి సహకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రజల శాంతి భద్రత కోసం పోలీసులు ఉన్నారని సంఘం విద్రోహక శక్తులు మావోయిస్టులు ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. రాత్రి , పగలు అనకుండా ప్రజలు శాంతిభద్రం కోసం పోలీసులు పనిచేస్తున్నారని ఏ సమస్య ఉన్న తెలుపాలని కోరారు. ఫ్రెండ్లీగా వ్యవహరిస్తున్నారని శాంతి భద్రతలే కాదు ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా
# ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ

**కొత్త పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడుపకు అందుతాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం 10లక్షల నూతన పెన్షన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో కొత్తగా 12వేల మందికి ఆసరా పింఛన్లు మంజూరు కాగా నర్సంపేట మున్సి పాటిలి పరిది లోని 24వ వార్డులకు చెందిన మొత్తం 1148 ఆసరా పెన్షన్ల గుర్తింపు కార్డులను, దృవ పత్రాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లబి దారులకు అందజేశారు. ప్రభుత్వంచే విడుదైలన లబ్ధిదారుల చేతు లకు నేరుగా ఆసరా పెన్షన్లను అందించి వారి ఆశీర్వదాన్ని పొందే గొప్ప అవకాశాన్ని ఇచ్చి ముఖ్యమంత్రి కేసిఆర్‌కి మీ అందరి తరుపున ధన్యావాదాలు తెలిపారు. మొట్టమొదటి సారి పెన్షన్ అందుకోవడంలో ఉండే సంతోషం అంతా, ఇంతా కాదు. మొదటి సారిగా రూ.2016, 3016 పెన షన్ కార్డులను అందుకు లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆసరా పెన్షన్ల మంజూరుకై వయో పరిమితి విషయంలో కేవలం ఓటరు కార్డును ప్రమాతవే ప్రామాణికంగా తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మానుషంగా నల్లబెల్లి మండలం

నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున వర్షాలతో నల్లబెల్లి మండలం నిర్మానుషంగా మారింది. మండల కే ంద్రంలో ప్రధాన రహదారిగుండా జన సందోహం లేకపోవడంతో అన్ని రకాల షాపుల సమాదాయాలు బోసిపోయాయి. ప్రధాన రహదారి జన సందోహం లేకపోవడంతో నిర్మానుషంగా మారింది. ఇంటి నుండి బయటికి అడుగు వేస్తామంటే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బయపడుతున్న జనం ఇంట్లో నుండి బయటికి రావడం లేదు. మరో పక్క మండలంలోని పలు చెరువులు కుంటలు నిండి. పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలలో వర్షాపు నీరు చెరువులు తలపించే విధంగా ఉన్నట్లు మండల ప్రజలు పేర్కొన్నారు. వాతావరణ శాఖ మరో మూడు రోజులు ఇలానే వర్షాలు కొనసాగుతాయని పేర్కొనడంతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జనగామకు సర్వాయిపాపన్న జిల్లాగా పేరు మార్చాలి



నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల లోపు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ఆర్అండ్‌బి అతిథి గృహం ఆవరణంలో ఆదివారం మోకుదెబ్బ డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మోకుదెబ్బ డివిజన్ కమిటీ సమావేశంలో రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఇబ్బందిగా ఉన్న జీవో 164 ను వెంటనే రద్దు చేసి రైతు, నేత భీమా మాదిరిగా గౌడ గీత బీమా పతకం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోల్తి సారయ్యగౌడ్, గొడిశాల సదానందంగౌడ్, మాచర్ల ఐలుమల్లుగౌడ్, రామగోని సుధాకర్‌గౌడ్, మాచర్ల రమేష్‌గౌడ్, కక్కెర్ల అశోక్‌గౌడ్, బొమ్మెర కుంవార్ గౌడ్, టి.ప్రకాష్‌గౌడ్, గొడిశాల చంద్రమౌళిగౌడ్, జులూరి పురుషోత్తంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణమూర్తిగౌడ్, ప్రభాకర్‌గౌడ్, ఊద్దుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో వసతులు కల్పించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



గురుకుల పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ఎబిఎస్ఎఫ్ టీడబ్ల్యూవీవీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల కార్యాలయం (మసబ్ ట్యాంక్) ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ సెక్రటరీ కేశవులు, బొట్ల నరేష్, బట్టు సాంబయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ప్రారంభమై మూడు మాసాలు గడుస్తున్నప్పటికి గురుకుల కళాశాలలో కనీసం వసతులు లేక విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని ప్రతి రోజు అన్ని దిన పత్రికలో రావడం జరుగుతుంది. కనీసం విద్యార్థుల యొక్క యోగక్షేమాలు చూసుకోవలసిన సంబంధిత అధికారులు కనీసం గురుకులాలు పర్యవేక్షించ కపోవడంతో విద్యార్థులకు అందించవలిసిన మెనూ సక్రమంగా అమలు పోవడంతో విద్యార్థులు పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది. నేటి వరకు మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు సిద్దర్లు ట్రంక్ పెట్టెలు గాని పంపించేయకపోవడంతో వారు విద్యను ఏవిధంగా కొనసాగిస్తున్నారని అన్నారు. పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, శ్రీకాంత్, కార్తీక్, రాజు, కృష్ణాకర్, రవీందర్, రజిత, నందిని విజయ్‌కుమార్, ప్రకాష్‌కుమార్, రమేష్, ప్రసాద్, కృష్ణ, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో జలాశయాలు నిండుకొని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాకాలం ఆరంభంలోనే కురుసిన భారీ వర్షాలతో చెరువులన్ని నిండుకొని మత్తళ్లు పోశాయి. దీంతో పంటలు పూర్తి స్థాయిలో సాగయ్యాయి. కాగా గత నెలలో వర్షాలు కాస్తా విరామం ఇచ్చాయి. తిరిగి ఏర్పడిన అల్పపీడనం మూలంగా చెరుదు మొదురుగా వర్షం కుండపోతగా కురుస్తుంది. ఆదివారం ఉదయం నుండి వర్షం కురుస్తూనే ఉండిపోయింది. దీంతో మండలంలో ఉన్నటువంటి చెరువులు, కుంటలు నిండి మత్తళ్లు పోస్తున్నాయి. అలాగే సమీపంలోని వాగులు వంకలన్ని పొంగి ప్రవహిస్తున్నాయి. ఎటు చూసిన వరద తాకిడి కనిపిస్తుంది. విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలంతా ఇళ్లకే పరిమితం అయ్యారు. స్థానిక ముగ్ధుంపురం ఊర చెరువు మత్తడి ఉదృతంగా ప్రవహించ సాగుతుంది.

**నీట మునుగుతున్న పంటలు...**

కాగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని పలు గ్రామాల్లో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు పేర్కొంటున్నారు. లోతట్లు ప్రాంతాల్లోని వరి పొలాలన్ని వర్షపు నీటిలో మునిగి పోయాయి. అంతేగాక ఆరుతడి పంటలైన పత్తి, మొక్కజొన్న తదితర పంటల్లో నీరు నిలిచిపోయి జాలుపట్టిపోతుంది. వర్షం ఇలానే కొనసాగితే పంటలు పూర్తిగా దెబ్బతినే

## నల్లబెల్లి ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ఎన్నిక

నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగినట్లు ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు జంగిలి రాజు (మన తెలంగాణ) పేర్కొన్నారు. జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎండి చాంద్‌పాషా ఆంధ్రప్రభ కార్యరద్శిగా, మిట్టగడపల సాంబయ్య(సాక్షి), ఉపాధ్యక్షునిగా చిర్ర రమేష్(జనం సాక్షి), కోశాధికారిగా గంగిశెట్టి నాగభూషణ్(వార్త)తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. తమపై నమ్మకంతో సర్వ సభ్యులు తమ ఎన్నికకు సహకరించినందుకు గాను నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ప్రెస్ట్‌క్లబ్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు తమవంతుగా కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగతా పాత్రికేయ సభ్యులు పాల్గొన్నారు.

## యువకులకు టీషర్ట్‌ల పంపిణి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలం లోని పాత ముగ్ధుంపురం గ్రామంలో యువ కలకు ఆదివారం టీషర్టులను పంపిణి చేశారు. గణేష్ నిమజ్జనాన్ని పురస్క రించుకొని ఇదే గ్రామానికి చెందిన జీవితభీమా సంస్థ ఏజెంట్ కొండపర్తి కృష్ణమోహన్ స్వచ్చం దంగా ముందుకు వచ్చారు. లీగల్ యూత్ సభ్యులకు ఉచితంగా టీషర్ట్‌లను అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ యువత ఐక్యతను చాటుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇలాంటి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల రాజేందర్, ముత్యాల హర్షవర్ధన్, శివ, కాసిం, మురళి, గోపి, నాగరాజు, కృష్ణ



తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో గణపతి లడ్డు వేలం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శనివారం సాయంత్రం గణపతి లడ్డు వేళం నిర్వహించారు. స్థానిక యువకులు వినాయక ఉత్సవ కమిటీఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలు కన్నుల పండుగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు ఉట్టి కొట్టి లడ్డు వేలం నిర్వహించారు. ఇదే గ్రామానిక చెందిన యువకుడు పడిదెం సునిల్ రూ.9వేలతో గణపతి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం గణపతి నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులుచేరు రాజేందర్, ఒంటి అశోక్, పెండ్యాల నగేష్, అనిల్, పడిదెం రాకేష్, పడిదెం హరికృష్ణ, పడిదెం సునిల్, తూటి వినయ్, పెండ్యాల త్రినేష్, ముత్యం రాహుల్, ముత్యం పండు, కూనమల్ల సాయిదీప్, పడిదెం విక్రాంత్, బోనగిరి ప్రభాంత్,కొత్త శ్రీకాంత్ అఖిల్‌పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులను చిన్నచూపు చూస్తున్న ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధికార వ్యామోహంతో ఏ అధికారం లేని వారికి ప్రాము ఖ్యతను ఇస్తూ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను చిన్నచూపు చూస్తున్నారని టిపిసిసి సభ్యులు పెండెం రామాంద్ విమ ర్శించారు. ఆదివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ నూతనంగా మంజూరి అయిన ఆసరా పెన్షన్‌ల పంపిణి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రోటోకాల్ పాటించ కుండా ఏ పదవులు లేని టిఆర్ఎస్ నాయకులను స్టేజిపై ముందు వరుస సీట్టలో కూర్చోపెట్టి ప్రజలు ఎన్ను కున్న కౌన్సిలర్లను వెనుక కూర్చో బెట్టి అవమాన పరుస్తు న్నారన్నారు. పోకడలను ప్రజలు, ప్రజా స్వామిక వాదులు గమణి పోవడం సరి కాదన్నారు.

# జలదిగంధ్బంలో సిరిసిల్ల

- భారీ వర్షాలతో ఇండ్లలోకి వరద నీరు - లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- చెరువులను తలపిస్తున్న వరద నీరు - ఉధృతంగా ప్రవహిస్తున్న మానేరు వాగు





**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** సరిగ్గా ఏడాది క్రితం సెప్టెంబర్ 7న కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో జల ప్రళయం ముంచుకొచ్చింది. తిరిగి ఏడాది తరువాత ఈ సెప్టెంబర్‌లోనే శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మళ్ళీ అప్పటి పరిస్థితి పునారావ ృతమయింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా తడిసి ముద్దయింది. భారీ వర్షాలతో జిల్లా కేంద్రమైన సిరిసిల్లతో పాటు జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. శనివారం రాత్రి ఎడతెరిపి లేకుండ కురిసిన వానలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇండ్లలోకి వచ్చి చేరింది. మోకాళ్ళ మట్టి వరద నీరు రోడ్లపై ప్రవహించడంతో రాకపోకలు స్థంబించిపోయాయి. చాల ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలోని పాతబస్టాండ్, వెంకంపేట, అనంతనగర్, సంజీవయ్యగనర్, ఆటోనగర్, పెద్దబజారు తదితర ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాలతో గత ఏడాది కురిసిన వర్షాలను ప్రజలు గుర్తు తెచ్చుకున్నారు. సిరిసిల్ల, కరీంనగర్ రోడ్డు మార్గంలో కొత్తచెరువు వద్ద వరద నీరు రోడ్డు పై ప్రవహించడంతో రాకపోకలు ఆగిపోయాయి. సర్దార్‌నగర్‌లో ఆ వార్డు కౌన్సిలర్ ఆకుల చిన్నా వార్డులో తిరుగుతూ సహాయక చర్యలు చేపట్టారు. ఇండ్లలోకి వరద నీరు రావడంతో కొంతమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాడు. రెండు రోజులుగా కురుస్తున్న వానలకు జిల్లాలోని కుంటలు, చెరువులు, వాగులు, వంకలు పొంగి పారుతున్నాయి. వేములవాడ మూలవాగు పూర్తి స్థాయిలో ప్రవహిస్తుంది. అలాగు జిల్లాలోని ఎగువమానే జలాశయం మత్తడి దూకుతుండడంతో మానేరువాగు పూర్తి స్థాయిలో ప్రవహిస్తోంది. మద్యమానేరు జలాశయంలోకి 43 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 49591 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతోంది. సిరిసిల్ల పట్టణంలో వరదనీరు త్వరగా వెళ్ళిపోవడానికి పలుచోట్ల డివైడర్‌లను తీసివేశారు. జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. అన్ని జిల్లా శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.





# బిజెపి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కెసిఆర్

- దేశ ప్రజలు కేసిఆర్ నాయకత్వం కోరుకుంటున్నారు
- రాష్ట మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కెసిఆర్ మాత్రమేనని... వీలైనంత త్వరగా భారతదేశ పగ్గాలను సిఎం కెసిఆర్ చేపట్టాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రపంచం నివ్వెరపోయేలా తెలంగాణ అభివృద్ధి చేశారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మంత్రి తెలిపారు. కరీంనగర్‌లోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో ఆదివారం మంత్రి గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే సత్తా కేవలం కెసిఆర్‌కే ఉందని చెప్పారు. ప్రపంచం నివ్వెరపోయేలా తెలంగాణను అభివృద్ధి చేశారని కొనియాడారు. 70 సంవత్సరాల పాలనలో ఏ ప్రభుత్వానికి కాళేశ్వరం గుర్తుకురాలేదన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలు తెలంగాణ అభివృద్ధిని సందర్శిస్తున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ లాంటి నాయకుడు దేశానికి కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. వీలైనంత త్వరగా సిఎం కెసిఆర్ భారతదేశ పగ్గాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో దేశ ప్రజలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. సిఎం కెసిఆర్‌తో వైఎస్ జగన్ లాంటి నాయకులు కలిసి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం అధోన్నతి పాలవుతున్న సమయంలో ప్రజల గొంతుగా సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. దేశ ప్రజలందరి గొంతుకలాంటి ఆయుధం సిఎం కేసిఆర్ అని కొనియాడారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి గంగులతో పాటు మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

## వరద నీటి ప్రవాహ వేగంతో రాకపోకలకు అంతరాయం

- బ్రిడ్జీ నిర్మాణాలు చేపట్టి, సమస్య తీర్చాలంటున్న గ్రామస్థులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో వర్షపు నీటి ఉధృతితో రోడ్డు దాటుటకు, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నట్లు గ్రామ యువకుడు బోయిని నరేష్ ఆరోపిస్తున్నాడు. గ్రామంలో రేకొండ నుండి కరీంనగర్ వెళ్ళే మార్గంలోని రొడ్డంపై నుండి వర్షపు నీరు వేగంగా ప్రవహించడం వలన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్రామంలోని మరో రొడ్డం రేకొండ నుండి ఎక్లాస్‌పూర్, సైదాపూర్ వైపు వెళ్ళటానికి మధ్యలో గల రొడ్డంపై నుండి వర్షపు వరద నీరు కూడా వేగంగా ప్రవహించడం వలన వ్యవసాయదారులు, పంట పొలాల వద్దకు వెళ్ళే క్రమంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఒకే గ్రామంలో రెండు వైపుల వర్షపు వరద నీటితో కష్టాలు పడుతున్నామని, వేరే గ్రామాలకు వెళ్ళాలంటే బ్రిడ్జీ నిర్మాణాలు లేక ప్రమాదపు అంచులో వెళ్ళవల్సి ఉంటుందని అంటున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు రేకొండ గ్రామస్థుల సమస్యను గుర్తించి గ్రామానికి ఉన్న రెండు వైపుల రొడ్డంలపై బ్రిడ్జీ నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# సింగ్ పై కార్పోరేటర్ల ఫైర్

- టిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్
- ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారంటూ మండిపాటు
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కు ఫిర్యాదు



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణ టిఆర్ఎస్‌లో అంతర్గత వైరం రాజుకుంటోంది. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పోరేటర్లు వర్సెస్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నట్లుగా సమస్య జఠిలమవుతోంది. టిఆర్ఎస్‌లోనే ఉంటూ ప్రభుత్వాన్ని, మంత్రిని, మేయర్‌ను, అభివృద్ధిని అప్రతిష్టపాలు చేస్తున్నారంటూ కరీంనగర్ టిఆర్ఎస్ కార్పోరేటర్లు మండిపడుతున్నారు. ఈ మేరకు టిఆర్ఎస్ కార్పోరేటర్లు మూకుమ్మడిగా సర్దార్ రవీందర్‌సింగ్‌తో పాటు ఆయన అనుయాయులైన సోహన్‌సింగ్, కార్పోరేటర్ కమల్‌జిత్ కౌర్‌లను క్రమశిక్షణ చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరుతూ ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఓ వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌తో నమ్మకంగా ఉంటూనే మరో పక్క మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావులపై కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నాడని, వచ్చే ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటివరకు రవీందర్ సింగ్ 350 వరకు ఫిర్యాదులు చేసి అభివృద్ధి పనులను అడ్డుకున్నాడని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పనులను కూడా నిలిపివేయించాడని వాపోయారు. పదవి కోసం అత్యాశతో గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ గంగుల ఓటమికి ప్రయత్నించాడని ఆరోపించారు. ఇటీవల జరిగి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవితలపై ఆరోపణలు చేశాడని ఆరోపించారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి కెసిఆర్ రవీందర్‌సింగ్‌ను అక్కున చేర్చుకుంటే విశ్వాసాన్ని మరిచి మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావులకు, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో కరీంనగర్‌లో పార్టీని ఓడించాలని మౌత్ టూ మౌత్ పబ్లిసిటీ చేస్తున్నాడన్నారు. రవీందర్‌సింగ్ అతని అన్న కూతరు కమల్ జిత్ కౌర్‌ల డివిజన్లలో సమస్యలు సృష్టించుకుంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అంతే కాకుండా మంత్రి కమలాకర్‌ను చిత్రహింసలకు గురిచేస్తున్నామంటూ సోహన్‌సింగ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో కూడా లీక్ అయ్యిందని ఆరోపించారు. కన్నతల్లి లాంటి టిఆర్ఎస్ పార్టీలో ఎదిగి సొంత పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న మాజీ మేయర్ రవీందర్‌సింగ్, అన్న కూతరు కమల్‌జిత్ కౌర్ (కార్పోరేటర్), అల్లుడు సోహన్‌సింగ్‌లను పార్టీ నుంచి బహిష్కరించాలని ఫిర్యాదులో కోరారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు పంపిణీ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శివగాయత్రి వృద్ధాశ్రమంలో శ్రీ వాల్మీకి అనాథ అశ్రమంలో అదివారం భీమారం మండల కేంద్రానికి చెందిన చాలివేరి బ్రదర్స్ యూత్ అధ్వర్యంలో వృద్దులకు అన్నాదానం ,పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల సందర్భంగా చిలివేరి బ్రదర్స్ యూత్ అధ్వర్యంలో పిల్లలకు , అనాద వృధ్దులకు అన్నదానం, పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాల్మీకి అవాసం, శివ గాయత్రి వృధ్ధాశ్రమం నిర్వహులు, చిలివేరి బ్రదర్స్ యూత్ సభ్యులు చిలివేరి నవీన్ రవి, భూమేష్ , వేంకటేష్, బార్గవ్, రాజేందర్, శంకర్, నాగరాజ్, వంశీ, ప్రశాంత్, గంగాధర్, రాజేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

